


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 123 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తాడేపల్లిగూడెం ఆదివారం 15 మార్చి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 123 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM SUN 15 MARCH 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

## యుద్ధం వేళ.. ప్రజల్లో భయం పుట్టిస్తున్నారు




### కాంగ్రెస్‌పై మోదీ ధ్వజం

**పెన్ పవర్ డెస్క్:**పశ్చిమాసియాలో ఉద్రిక్తతల ప్రభావం మనపై ఉందని, ఒక విధంగా యుద్ధం లాంటి పరిస్థితి కనిపిస్తోందని, ఇలాంటి తరుణంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా కేంద్ర ప్రభుత్వం సమర్థవంతంగా ముందుకు సాగుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ దేశంలో, ప్రజల్లో భయాందోళనలు సృష్టించే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బాధ్యతారాహిత్యంతో వ్యవహరిస్తోందని విమర్శించారు. అసోంలోని సిల్చార్‌లో ప్రధానమంత్రి

- మిగతా2లో

### రెండు ఎల్పీజీ నౌకలు హోర్ముజ్‌ను దాటాయి...

## వంటగ్యాస్‌కు ఇబ్బంది లేదు



**పెన్ పవర్ డెస్క్:**భారతదేశ జెండాలు కలిగిన రెండు ఎల్పీజీ నౌకలు శనివారం సురక్షితంగా హోర్ముజ్ జలసంధిని దాటాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇరాన్, అమెరికా–ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో ఈ జలసంధిని ఇరాన్ మూసివేసిన విషయం తెలిసిందే. దీనితో హోర్ముజ్‌కు ఇరువైపుల వందలాది నౌకలు నిలిచిపోయాయి. భారత ప్రభుత్వం సంప్రదింపుల నేపథ్యంలో, భారత జెండాలు కలిగిన నౌకలు వెళ్లడానికి ఇరాన్ అంగీకరించింది. ఈ క్రమంలో రెండు నౌకలు హోర్ముజ్‌ను దాటాయి. శివాలిక్, నందాదేవి పేరు గల నౌకలు గుజరాత్‌లోని ముంద్రా, కాండ్లా పోర్టుల వైపు వస్తున్నాయని షిప్పింగ్ మంత్రిత్వ

- మిగతా7లో



### 2011 నాటి ఫొటోతో గ్యాస్ పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోంది

**పెన్ పవర్ డెస్క్:**ఇరాన్ సంక్షోభం నేపథ్యంలో ఇంధన కొరతపై కాంగ్రెస్ పార్టీ అనవసర భయాందోళనలు సృష్టిస్తోందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తీవ్రంగా విమర్శించారు. పాత ఫోటోలను అడ్డుపెట్టుకుని ప్రజలను తప్పుదోవ పట్టించేలా తప్పుడు ప్రచారం చేస్తోందని

- మిగతా2లో



### యూఏఈలో అతిపెద్ద టెర్మినల్‌పై ఇరాన్ డ్రోన్ దాడి

**పెన్ పవర్ డెస్క్:**యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ (యూఏ ఈ)లో అతిపెద్ద ఇంధన నిల్వల కేంద్రమైన పుజైరా ఓడరేవుపై ఇరాన్ డ్రోన్‌లతో దాడి చేసింది. దీంతో ఇక్కడ తీవ్ర

- మిగతా2లో

## మాది పీపుల్ ఫ్రెండ్లీ ప్రభుత్వం

### ప్రజల కోసం ఎక్కడికైనా వస్తా: పవన్ కల్యాణ్

- ప్రజా సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పని చేస్తాం... అభివృద్ధి చేసి చూపిస్తాం
- గత ప్రభుత్వం నిధుల మళ్లింపే ఏజెన్సీ వెనుకబాటుకు కారణం
- గిరిశిఖర గ్రామాల్లో 18 నెలల్లో 460 కిలోమీటర్ల మేర రోడ్లు
- జలజీవన్ మిషన్ ద్వారా రక్షిత మంచి నీరు అందిస్తాం
- నందిగరువు 'మాట - మంతి' కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**పెన్ పవర్ డెస్క్:**తమది 'పీపుల్ ఫ్రెండ్లీ ప్రభుత్వం' అని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పనిచేస్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఆయన అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు నియోజకవర్గంలోని మారుమూల గిరిజన గ్రామం నందిగరువులో పర్యటించారు. ఈ సందర్భంగా గిరిజనులతో 'మాట–మంతి' కార్యక్రమం నిర్వహించి, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. "గత ప్రభుత్వంలో కనీసం సమస్యలు చెప్పుకోవడానికి కూడా ప్రజలు





## మంత్రి లోకేశ్ ఇంట సంబరాలు

### ఘనంగా దేవాన్ష్ పంచెకట్టు వేడుక...



**పెన్ పవర్ డెస్క్:**ఏపీ మంత్రి నారా లోకేశ్ ఇంట్లో పండుగ వాతావరణం నెలకొంది. ఆయన కుమారుడు నారా దేవాన్ష్ పంచెకట్టు (ధోతీ) వేడుకను శనివారం కుటుంబ సభ్యులు, సన్నిహితుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంతోషకరమైన విషయాన్ని లోకేశ్ స్వయంగా సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. తన కుమారుడు భారతీయ సంప్రదాయాలను స్వీకరించడం చూసి గర్వపడుతున్నానని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

ఈ వేడుకకు సంబంధించిన ఫోటోలను కూడా లోకేశ్ పంచుకున్నారు. "ఈ రోజు మా కుటుంబ సభ్యులు, సన్నిహిత బంధువులు అందరం కలిసి దేవాన్ష్ ధోతీ వేడుకను జరుపుకున్నాం. దేవాన్ష్ పెరిగి పెద్దవాడవుతూ మన సంప్రదాయాలను ఇంత మధురమైన రీతిలో స్వీకరించడం చూడటం మా అందరికీ గర్వకారణం. ఈ ప్రత్యేకమైన ఘట్టం నేపథ్యంలో, దేవాన్ష్‌కు జీవితాంతం సంతోషం, విజయం కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ వేడుకలో దేవాన్ష్ పంచెకట్టులో సంప్రదాయబద్ధంగా కనిపించాడు. లోకేశ్ పంచుకున్న ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పలువురు ప్రముఖులు, అభిమానులు దేవాన్ష్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇక, ఈ విశిష్ట వేడుకకు సీఎం చంద్రబాబు, నారా భువనేశ్వరి దంపతులు

- మిగతా2లో

## అమరావతి గ్రామాల్లో సౌకర్యాలపై మంత్రి నారాయణ కీలక ప్రకటన



**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా రాజధాని గ్రామాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని పురపాలక శాఖ మంత్రి నారాయణ ప్రకటించారు.

అమరావతి పరిధిలోని అనంతవరం, నెక్కల్లు గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే శ్రవణ్ కుమార్, సీఆర్డీఏ అధికారులతో కలిసి ఈరోజు నిర్వహించిన గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి, మౌలిక సదుపాయాల కల్పనపై స్పష్టమైన హామీ ఇచ్చారు. రాజధాని మాస్టర్ ప్లాన్‌లో భాగంగా గ్రామ కంఠాల బయట ఏ తరహా అత్యాధునిక సౌకర్యాలు ఉంటాయో, గ్రామాల్లో కూడా అదే స్థాయిలో అభివృద్ధి చేస్తామని మంత్రి వివరించారు. ముఖ్యంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, స్టార్మ్ వాటర్ వ్యవస్థ, ఎల్ఈడీ వీధి దీపాలు, నాణ్యమైన సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపడతామని... పనులు ప్రారంభించిన


- మిగతా2లో

## గ్యాస్ సరఫరా, వినియోగంపై పయ్యావుల కేశవ్ కీలక వ్యాఖ్యలు

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్రంలో గ్యాస్ సరఫరా, వినియోగానికి సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. గ్యాస్ సిలిండర్ల బుకింగ్ ఇకపై తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారానే జరగాలని, దీనివల్ల బ్లాక్ మార్కెటింగ్‌ను సమర్థవంతంగా అరికట్టవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే 88 శాతం మంది వినియోగదారులు ఓటీపీ ద్వారా సిలిండర్లు తీసుకుంటున్నారని, ఎవరైనా అక్రమాలకు పాల్పడితే ప్రభుత్వం, గ్యాస్ కంపెనీలు కఠిన చర్యలు తీసుకుంటాయని హెచ్చరించారు. గ్యాస్ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామీణ

- మిగతా2లో





### తెలంగాణ రాష్ట్రంలో ఆల్‌టైమ్ గరిష్ఠానికి విద్యుత్ వినియోగం

**పెన్ పవర్ డెస్క్:**తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ వినియోగం రికార్డు స్థాయికి చేరుకుంది. రాష్ట్రంలో ఈ నెల 13వ తేదీన 341 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరిగింది. దీనితో తెలంగాణలో వినియోగం ఆల్ టైమ్ గరిష్ఠానికి చేరుకుంది. వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు అధికం కావడం, వ్యవసాయ రంగానికి విద్యుత్ వినియోగం పెరగడంతో రాష్ట్రంలో

- మిగతా2లో

## త్వరలో భారత్‌కు వస్తా

### మోదీపై మరోసారి ప్రేమ కురిపించిన ట్రంప్..



**పెన్ పవర్ డెస్క్:**భారత ప్రధాని నరేంద్ర మోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తన అభిమానాన్ని చాటుకున్నారు. భారత్, భారత ప్రజల పట్ల తనకున్న ప్రేమను వ్యక్తం చేస్తూ, త్వరలోనే దేశంలో పర్యటించే అవకాశం ఉందని సూచనప్రాయంగా తెలిపారు. ఇవాళ జరిగిన ఇండియా టుడే కాన్‌క్లేవ్ 2026 సదస్సులో

- మిగతా2లో

## ఎడిటర్ వ్యూ

## వినియోగదారుల హక్కుల పట్ల అవగాహన కల్పించలేమా !

వ్యాపార వాణిజ్యాలకు కేంద్ర బిందువు ఏకైక వినియోగదారుడు మాత్రమే. వినియోగదారులకు స్పష్టమైన హక్కులు, బాధ్యతలు ఉంటాయి. అనైతిక అన్యాయమైనా వస్తు సేవలు, అక్రమ వ్యాపార పద్ధతులతో వినియోగదారుడు నష్టపోవడంతో అనాదిగా కొనసాగుతున్నది. వినియోగదారులకు జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, సమస్యల పట్ల తొలిసారి 15 మార్చి 1962న అమెరికాలో నాటి అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెన్నెడీ మాట్లాడుతూ ప్రతి వినియోగదారుడికి కొన్ని స్పష్టమైన హక్కులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ ఉపన్యాసాన్ని ప్రేరణగా తీసుకొని ప్రపంచ మానవాళి ప్రతి ఏట 15 మార్చిన "ప్రపంచ వినియోగదారుల హక్కుల దినం (వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ డే)"ను పాచించుట 1983 నుంచి ఆనవాయితీగా మారింది. వినియోగదారుల హక్కుల ప్రాధాన్యం, నిజాయితీగా వ్యాపార పద్ధతులు పాటించడం, వినియోగదారుల చట్టాల పరిజ్ఞానం, వస్తు నాణ్యత – సేవలు, వ్యాపార ఆచరణలు, సుస్థిర జీవనశైలి దిశగా వినియోగదారులు మారడం, వినియోగదారుల రక్షణ చర్యలు లాంటి అంశాలను ప్రచారం చేయడానికి ఈ వేదికలను వినియోగించుకోవడం గత నాలుగు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్నది. 2025 ప్రపంచ వినియోగదారుల హక్కుల దినం – 2026 ఇతివృత్తంగా "సురక్షిత ఉత్పత్తులు, నమ్మకంతో కూడిన వినియోగదారులు" అనే అంశాన్ని తీసుకొని ఆరోగ్యకర జీవనశైలి వైపు వినియోగదారుల దృష్టి కోణం మారడం, అందరికీ అందుబాటులోకి తేవడం లాంటివి జరగాలి. భారత వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాల ద్వారా భద్రత హక్కు, సమాచార హక్కు, ఎంపిక హక్కు, అభిప్రాయాలను వినిపించే హక్కు, పరిష్కార హక్కు, వినియోగదారుల విద్య హక్కు లాంటివి కల్పించబడినవి. కల్తీలు, చీకటి వ్యాపారాలు వినియోగదారులకు శాపాలుగా మారుతున్నాయి. భారత్‌లో 24 డిసెంబర్‌న "జాతీయ వినియోగదారుల దినం" జరుపుకోవడం జరుగుతోంది. వినియోగదారులకు అన్యాయాలకు, వస్తు సేవల లోపాలకు గురైనపుడు కోర్టులను లేదా ఫోరమ్‌లను ఆశ్రయించి న్యాయం పొందడమే కాకుండా అక్రమ వ్యాపారులకు శిక్షలు పడడానికి కూడా వెసులుబాటు కల్పించారు. వస్తు విలువలను బట్టి జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి వినియోగదారుల కోర్టుల్లో పరిష్కారాలు అందుతున్నాయి. వినియోగదారులు హక్కులను అనుభవిస్తూనే తమ బాధ్యతలను కూడా మరువకుండా చట్టాలను గౌరవిస్తూ సమాజాభివృద్ధికి కృషి చేయాలి. వినియోగదారుల విద్య పట్ల అవగాహన పెంచుకొని నైతిక విలువలతో ప్రవర్తిస్తూ వ్యాపారుల అనైతిక చర్యలకు స్పందిస్తూ ముందుకు సాగాలి. వ్యాపార సంస్థలు, వినియోగదారుల మధ్య సద్భావనలు, నమ్మకాలు, నీతి నిజాయితీలు, జవాబుదారీతనం లాంటి అంశాల్లో సరైన సంబంధాలు కలిగి ఉండాలి.

# రెండు ఎల్పీజీ నౌకలు హార్ముజ్‌ను దాటాయి...

# వంటగ్యాస్‌కు ఇబ్బంది లేదు

- మొదటి పేజి తరువాయి

శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా తెలిపారు. ఈ నౌకల్లో సుమారు 92 వేల టన్నుల ఎల్పీజీ ఉందని, మార్చి 16 లేదా 17వ తేదీన ఇవి భారత్‌కు చేరుకునే అవకాశం ఉందని వెల్లడించారు.

**వంట గ్యాస్ విషయంలో ఇబ్బంది లేదు**

గృహ వినియోగదారులకు వంట గ్యాస్ విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని కేంద్రం హామీ ఇచ్చింది. ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని సూచించింది. అవసరం లేకున్నా చాలామంది ఆందోళనతో బుకింగ్ చేస్తున్నారని, అలాంటి చర్యలకు దూరంగా ఉండాలని కోరింది. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలని రాష్ట్రాలని కోరినట్లు కేంద్రం తెలిపింది. ఆకస్మిక తనిఖీలు కూడా నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది.

వాణిజ్య సిలిండర్ల కొరతపై కూడా కేంద్రం స్పందించింది. ప్రాధాన్యత క్రమంలో వాణిజ్య సిలిండర్లు సరఫరా చేస్తున్నట్లు తెలిపింది. ఎల్పీజీని అక్రమంగా నిల్వ చేసిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించింది. ఎల్పీజీ సరఫరాలో గృహాలు, ఆసుపత్రులు, హాస్టళ్లకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపింది. బుకింగ్ కోసం గ్రామాల్లో 45 రోజులు, పట్టణాల్లో 25 రోజుల కనీస గడువు ఉందని గుర్తు చేసింది.

గల్ఫ్‌లో ఉండిపోయిన

భారతీయ నౌకలు సురక్షితంగా ఉన్నాయని కేంద్రం తెలిపింది. అందులోని సిబ్బంది కూడా సురక్షితంగా ఉన్నట్లు వెల్లడించింది. హార్ముజ్ జలసంధి పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నట్లు తెలిపింది. నావికుల కుటుంబ సభ్యులకు సమాచారం ఎప్పటికప్పుడు చేరవేస్తున్నామని తెలిపింది.

# త్వరలో భారత్‌కు వస్తా

- మొదటి పేజి తరువాయి

ట్రంప్ పంపిన ఈ సందేశాన్ని అమెరికాకు చెందిన మితవాద కార్యకర్త, ట్రంప్ విధేయురాలు లారా లూమర్ చదివి వినిపించారు. ఈ సదస్సులో పాల్గొన్న లారా లూమర్, తాను వేదికపైకి రావడానికి సుమారు గంట ముందు అధ్యక్షుడు ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడానని సభికులకు తెలిపారు. ఈ సందర్భంగా ట్రంప్ చెప్పిన మాటలను ఆమె యథాతథంగా వివరించారు. "నాకు ఇండియా అంటే చాలా ఇష్టం. నేను మోదీని ఎంతగానో ఇష్టపడతానని దయచేసి వారికి తెలియజేయండి. ప్రధాని మోదీ ఒక అద్భుతమైన నాయకుడు, నా మంచి స్నేహితుడు. త్వరలోనే మరో పర్యటన కోసం నేను కచ్చితంగా భారత్‌కు వస్తానని భారత ప్రజలకు చెప్పండి" అని ట్రంప్ తనతో అన్నట్లు లూమర్ పేర్కొన్నారు. అంతర్జాతీయ సంబంధాలు, ప్రపంచ రాజకీయాలపై చర్చ జరుగుతున్న ఈ సదస్సులో లూమర్ చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టిని ఆకర్షించాయి. ట్రంప్, మోదీ మధ్య ఉన్న బలమైన స్నేహబంధాన్ని ఈ సందేశం మరోసారి స్పష్టం చేసింది.

గతంలో అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని మోదీ మధ్య ఉన్న స్నేహం ప్రపంచవ్యాప్తంగా పలుమార్లు చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ముఖ్యంగా 2020లో ట్రంప్ భారత పర్యటన సందర్భంగా అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో లక్షలాది మంది ప్రజల మధ్య నిర్వహించిన 'నమస్తే ట్రంప్' కార్యక్రమం వారిద్దరి మధ్య ఉన్న వ్యక్తిగత బంధానికి నిదర్శనంగా నిలిచింది. ఇరు దేశాల మధ్య వాణిజ్యం, రక్షణ, వ్యూహాత్మక భాగస్వామ్యం వంటి రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకుంటూ ఇరువురు నేతలు పలు సందర్భాల్లో ఒకరిపై ఒకరు ప్రశంసలు కురిపించుకున్నారు.

# మంత్రి లోకేశ్ ఇంట సంబరాలు

- మొదటి పేజి తరువాయి

హాజరై మనవడికి దీవెనలు అందించారు. అటు, దేవాన్ష్ తాతయ్య నందమూరి బాలకృష్ణ, అమ్మమ్మ వసుంధర కూడా హాజరై మనవడి పంచెకట్టు వేడుకను సంతోషంగా తిలకించారు. ఇక బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాడు. తెలుగు సంప్రదాయం ప్రకారం మోక్షజ్ఞ మేనమామ హోదాలో దేవాన్ష్ కు కొత్త దుస్తులు బహూకరించాడు.

# తెలంగాణ రాష్ట్రంలో ఆల్‌టైమ్ గరిష్ఠానికి విద్యుత్ వినియోగం

- మొదటి పేజి తరువాయి

రోజురోజుకీ విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. ఇదిలా ఉండగా, రాష్ట్రంలో భవిష్యత్తు అవసరాలకు సిద్ధంగా ఉన్నట్లు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందిలేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసిన సిబ్బందికి ఆయన అభినందనలు తెలియజేశారు.

# యుద్ధం వేళ.. ప్రజల్లో భయం పుట్టిస్తున్నారు

- మొదటి పేజి తరువాయి

పర్యటించారు. ఇక్కడ నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ఇరాన్, అమెరికా–ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధానికి సంబంధించి భారతీయుల్లో ఆందోళనలు సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. జాతీయ ప్రయోజనాల విషయంలో ఆ పార్టీ విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో భయాందోళనలు సృష్టించి తనను వేధించాలని చూస్తున్నారని అన్నారు. మనదేశ అభివృద్ధిని జీర్ణించుకోలేని శక్తుల చేతుల్లో కాంగ్రెస్ కీలుబొమ్మగా మారుతోందని ఆరోపించారు. అసోం ప్రజలు ఇక్కడి నుంచి కాంగ్రెస్ పార్టీని ఎప్పుడో తరిమి కొట్టారని కితాబిచ్చారు. రానున్న ప్రతి ఎన్నికల్లో ప్రతి రాష్ట్రం కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతుందని అన్నారు. అసోం పట్ల లేదా దేశం పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. కానీ మోదీని ఎలా విమర్శించాలో, అబద్ధాలు చెప్పి ప్రజలను ఎలా తప్పుదారి పట్టించాలో తెలుసని ఎద్దేవా చేశారు.

కొద్దిరోజుల క్రితం ఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సదస్సులో యూత్ కాంగ్రెస్ నాయకులు చొక్కాలు విప్పి నిరసన తెలిపిన విషయం తెలిసిందే.

ఈ ఘటనపై కూడా ప్రధాని స్పందించారు. వారి చర్యను యావత్ దేశం ఖండించిందని అన్నారు. ఓటమితో నిరాశ చెందిన కాంగ్రెస్ పార్టీ దేశం పైనే దాడికి దిగిందని మండిపడ్డారు. నిరాశతో దుస్తులు చించుకోవడం తప్ప వారికి మిగిలిందేమీ లేదని అన్నారు.

# యూఏఈలో అతిపెద్ద టెర్మినల్‌పై ఇరాన్ డ్రోన్ దాడి

- మొదటి పేజి తరువాయి

మంట లు చెలరేగాయి. ఈ పుజైరా చమురు కేంద్రం ప్రపంచంలోనే పెద్దది కావడం గమనార్హం. ఇది హార్ముజ్ జలసంధికి వెలుపల ఉంటుంది. హార్ముజ్ జలసంధి మూసివేసినప్పటికీ ఈ పుజైరా ఇంధన నిల్వ కేంద్రం పోర్ట్ నుంచి చమురు ఎగుమతులు జరుగుంటాయి. ఇరాన్‌లోని ఖర్గ్ ఐలాండ్‌పై అమెరికా దాడి అనంతరం, కొన్ని గంటల్లోనే ఇరాన్ డ్రోన్ బాంబులతో విరుచుకుపడింది. ఈ దాడితో పుజైరాలో మంటలు, నల్లటి పొగ అలుముకుంది. అయితే ఇరాన్ డ్రోన్ తో దాడి జరపగా, ఆ డ్రోన్ ను పేల్చివేసినట్లు తెలుస్తోంది. ఈ డ్రోన్ శకలాలు పడిన ప్రాంతం నుంచి పొగలు వస్తున్నాయని స్థానిక అధికారులు చెబుతున్నారు. పుజైరా కీలక ఇంధన నిల్వ కేంద్రం కావడంతో ఇరాన్ దీనిని లక్ష్యంగా చేసుకుంది. పుజైరా ఆయిల్ డిపో, పోర్టుపై బాంబులు, మిసైళ్లతో దాడికి పాల్పడింది. దాడికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. వెంటనే అప్రమత్తమైన యూఏఈ పుజైరా చమురు పోర్టును తాత్కాలికంగా మూసివేసింది. చమురు ఎగుమతులు, దిగుమతులను నిలిపివేసింది. గల్ఫ్ దేశాల చమురు ఎగుమతులు, దిగుమతులకు ఇది ప్రధాన కేంద్రం. పుజైరా చమురు పోర్టును మూసివేస్తే భారత్, చైనా, పాకిస్థాన్ సహా వివిధ దేశాల్లో పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడే అవకాశం ఉంది.

# గ్యాస్ సరఫరా, వినియోగంపై పయ్యావుల కేశవ్ కీలక వ్యాఖ్యలు

- మొదటి పేజి తరువాయి

ప్రాంతాల్లో 45 రోజుల గడువు విధించినట్టు తెలిపారు. డబుల్ సిలిండర్ ఉన్న వారికి 32 రోజుల చొప్పున రీఫిల్ బుకింగ్‌పై పరిమితి విధించినట్లు మంత్రి వివరించారు.

ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల వల్ల గ్యాస్ సరఫరాలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ... ఆసుపత్రులు, హాస్టళ్లు, గృహ అవసరాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని పయ్యావుల కేశవ్ తెలిపారు. దేశీయంగా గ్యాస్ ఉత్పత్తిని పెంచాలని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రిఫైనరీలను ఆదేశించిందని, ప్రస్తుతం 10 నుంచి 20 శాతం వరకు ఉత్పత్తి మన దేశంలోనే జరుగుతోందని వెల్లడించారు. హోటల్ అసోసియేషన్లతో కూడా చర్చలు జరుపుతున్నామని, వారు బొగ్గుతో నడిచే తందూరి బట్టీల వంటి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారని చెప్పారు. సోలార్ కుకింగ్ విధానాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, ప్రధాన ఆలయాల్లో ఇప్పటికే స్టీమ్ కుకింగ్ అమలులో ఉందని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రంలో గ్యాస్ ధరలు పెరగకుండా ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోందని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి భరోసా ఇచ్చారు. సోమవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ఆర్‌టీజీఎస్ ద్వారా అన్ని బృందాలతో సమావేశమై గ్యాస్ సరఫరా పరిస్థితిని సమీక్షించనున్నారని వెల్లడించారు. అధిక ధరలు వసూలు చేసే హోటళ్లపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# 2011 నాటి ఫొటోతో గ్యాస్ పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోంది

- మొదటి పేజి తరువాయి

శనివారం ఆరోపించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఓ పోస్ట్ చేశారు. 2011లో ఎల్పీజీ సిలిండర్ల కోసం ప్రజలు క్యూలో నిల్చున్న ఫోటోను కాంగ్రెస్ ఇప్పుడు వాడుకుంటోందని ఆయన ఆధారాలతో సహా బయటపెట్టారు. "ఇలాంటి చర్యలతో కాంగ్రెస్ పార్టీ తనను తాను అవమానించుకోవద్దు" అని ఆయన హితవు పలికారు. ప్రధాని నరేంద్ర మోదీ బలమైన నాయకత్వంలో దేశం సురక్షితంగా ఉందని, ఇంధన సరఫరాకు ఎలాంటి ఢోకా లేదని రిజిజు భరోసా ఇచ్చారు.

మరోవైపు, బీజేపీ జాతీయ ఐటీ సెల్ ఇన్‌చార్జ్ అమిత్ మాలవీయ కూడా ఈ విషయంపై స్పందించారు. ఇరాన్ సంక్షోభం తర్వాత జీ20 దేశాల్లో పెట్రోల్ ధరల పెరుగుదలను వివరిస్తూ ఓ జాబితాను విడుదల చేశారు. ఆ జాబితా ప్రకారం, అమెరికాలో 22 శాతం ధర పెరగగా, భారత్‌లో మాత్రం ధరల్లో ఎలాంటి మార్పు లేదు. భారత్‌తో పాటు సౌదీ అరేబియా, ఇండోనేషియాలో కూడా ధరలు పెరగలేదని ఆయన పేర్కొన్నారు. దేశంలో ముడి చమురు, పెట్రోల్, డీజిల్, ఎల్పీజీలకు సరిపడా నిల్వలు ఉన్నాయని విదేశాంగ శాఖ కూడా స్పష్టం చేసింది. ఇరాన్ ప్రాంతంలో ఉద్రిక్తతలను తగ్గించాలని భారత్ పిలుపునిచ్చిందని, సముద్ర వాణిజ్య కార్యకలాపాలకు భద్రత కల్పించి, ప్రభావిత ప్రాంతంలోని భారతీయ నావికులను స్వదేశానికి రప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

## తన ఇంటికి సీఎం చంద్రబాబు రావడం పట్ల అల్లు శిరీష్ ఆనందం...



టాలీవుడ్ యువ కథానాయకుడు, నిర్మాత అల్లు అరవింద్ చిన్న కుమారుడు అల్లు శిరీష్ ఇటీవల నయనికా రెడ్డిని వివాహం చేసుకుని ఓ ఇంటివాడైన సంగతి తెలిసిందే. ఈ నూతన దంపతులను ఆశీర్వదించడానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా వారి ఇంటికి వెళ్లారు. వధూవరులు శిరీష్, నయనికలను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ అనూహ్య పరిణామంపై అల్లు శిరీష్ సోషల్ మీడియా వేదికగా తన సంతోషాన్ని పంచుకున్నారు. చంద్రబాబుతో భేటీ తన జీవితంలో అత్యంత గుర్తుండిపోయే అనుభవమని పేర్కొన్నారు. "ఇది నాకు దక్కిన గొప్ప గౌరవం. దశాబ్దాలుగా నేను ఆరాధించే నాయకుడు, మన ఏపీ సీఎం చంద్రబాబు గారు మా ఇంటికి వచ్చి నన్ను, నయనికను ఆశీర్వదించారు. ఆ దార్శనిక నేతతో గంటసేపు మాట్లాడటం ద్వారా ఎన్నో విషయాలు నేర్చుకున్నాను" అని శిరీష్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇటీవల అల్లు శిరీష్, నయనికా రెడ్డిల వివాహం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన రిసెప్షన్‌కు సినీ, రాజకీయ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇప్పుడు స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు వారి ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలపడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుతో అల్లు అరవింద్ తదితరులు సమావేశమై కాసేపు ముచ్చటించారు. చంద్రబాబుతో శిరీష్ దంపతులు ఉన్న ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# అమరావతి గ్రామాల్లో సౌకర్యాలపై మంత్రి నారాయణ కీలక ప్రకటన


- మొదటి పేజి తరువాయి

ఆరు నెలల్లోనే పూర్తి చేస్తామని వెల్లడించారు. ప్రస్తుతం రాజధాని నిర్మాణ పనుల్లో సుమారు 30,000 మంది కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాజధాని నిర్మాణ గడువులపై కూడా నారాయణ కీలక వివరాలు వెల్లడించారు. ఈ ఏడాది జూన్ నాటికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారుల నివాస భవనాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అలాగే, 2027 జూన్ నాటికి 360 కిలోమీటర్ల ట్రంక్ రోడ్లు, 1,500 కిలోమీటర్ల లేఅవుట్ రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఇక అమరావతికి తలమానికంగా నిలిచే ఐకానిక్ భవనాలు 2028 డిసెంబర్ నాటికి పూర్తవుతాయని వివరించారు. నిన్ననే ఉండవల్లి వద్ద స్టీల్ బ్రిడ్జ్ పనులను పరిశీలించిన మంత్రి, నేడు నేరుగా గ్రామాల్లో పర్యటించి ప్రజలకు భరోసా కల్పించడం విశేషం.

# వంట గ్యాస్ కొరత వదంతులు నమ్మవద్దు

**జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్**


**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ మార్చి 14 :** పోలవరం జిల్లాలో వంట గ్యాస్ కొరత ఏర్పడుతుందనే వదంతులను ప్రజలు నమ్మవద్దని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ తెలిపారు.శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో వంట గ్యాస్ కొరత ఏర్పడుతుందని, గ్యాస్ ధరలు పెరుగుతాయని కొన్ని వదంతులు ప్రచారంలో ఉన్నాయని పేర్కొన్నారు. అయితే జిల్లాలో ఎలాంటి గ్యాస్ కొరత లేదని స్పష్టం చేశారు.వదంతుల ప్రభావంతో కొంతమంది వినియోగదారులు వెంటవెంటనే గ్యాస్ సిలిండర్లు బుక్ చేసుకుంటున్నారని చెప్పారు. దీనివల్ల అనవసరమైన ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదన్నారు.పోలవరం జిల్లాలో



గృహ వినియోగదారులకు వంట గ్యాస్ సరఫరా సాధారణంగా కొనసాగుతుందని తెలిపారు. గ్యాస్ కొరత లేదా ధరలు పెరుగుతాయనే అపోహలను ప్రజలు నమ్మకుండా జాగ్రత్తగా ఉండాలని జాయింట్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.




# రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి. జగదీశ్వరి.




**పోలవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 14.**
రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయంగా రాష్ట్రంలో పాలన జరుగుతున్నదని ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ నిర్వాహకురాలు కొవ్వాసు జగదీశ్వరి కొనియాడారు. శనివారం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతి అన్నారు. ఆయన హయాంలో వ్యవసాయం దినదిన అభివృద్ధి చెందడంతో పాటు రైతుల దీర్ఘకాలిక సమస్యలు సైతం పరిష్కారం అవుతున్నాయి అన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అన్నదాత సుఖీభవ పథకం కింద ఇప్పటికే రెండు విడతలుగా 6,309 కోట్ల రూపాయల నిధులు నేరుగా రైతులకు ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం మూడో విడతగా 2675.97 కోట్లను రైతులు ఖాతాల్లో జమ చేసిందన్నారు. ఈ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లకు దక్కుతుందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలనే సదుద్దేశంతో రైతులకు పెట్టుబడి కింద నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. అలాగే రైతులు కావలసిన వ్యవసాయ పనిముట్లు, వస్తువులు, ఎరువులు, మందులు వంటివి సబ్సిడీపై అందిస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఆధారిత రాష్ట్రము కాబట్టి రైతు దేశానికి వెన్నుముక కాబట్టి వారి సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. కూటమి పనుల్లో ముందు ముందు రాష్ట్రంలో వ్యవసాయం మరింత అభివృద్ధి చెందాలని జగదీశ్వరి ఆకాంక్షించారు.

# రాజకీయ కక్ష సాధింపు కేసులే విచారణ చేస్తారా?




- సామాన్య దళితులపై దాడి కేసులు ప్రభుత్వానికి పట్టవా?
- దళితులపై దాడి కేసులు విచారించకుంటే ఆమరణదీక్ష
- మాజీ ఎంపి జివి హర్షకుమార్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 14 :** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు కేసులకు ఇస్తున్న ప్రాధాన్యత గత ప్రభుత్వంలో సామాన్య దళితులపై జరిగిన కేసులపై ఎందుకు ఇవ్వడం లేదని మాజీ పార్లమెంట్ సభ్యులు జివి హర్షకుమార్ ప్రశ్నించారు. స్థానిక రాజీవ్‌గాంధీ కళాశాలలోని సమావేశపు హాలులో శనివారం విలేకరుల సమావేశంలో హర్షకుమార్ మాట్లాడుతూ, జగన్ ప్రభుత్వంలో మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ను వేధించి , మరణించేలా చేశారని, మాస్ పెట్టుకోలేదని వెలిచర్ల కిరణ్‌కుమార్ అనే యువకుడిని లాకప్ డెత్ చేశారని గుర్తు చేశారు. గత జగన్ ప్రభుత్వంలో ఇలాంటి సంఘటనలు అనేకం జరిగాయని, వాటిని కూటమి ప్రభుత్వం ఎందుకు విచారణ జరిపి దోషులను శిక్షించడం లేదని ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వంలో పార్టీ కార్యాలయాలు, ఇళ్ళపై జరిగిన దాడుల కేసులను విచారణ జరిపిస్తున్నారని, రాజకీయంగా కక్ష సాధించే కేసులను పున: ప్రారంభించి విచారణ జరిపిస్తున్నారని, దళితుల కేసులలో శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. వెలిచర్ల కిరణ్‌కుమార్ కేసు లాకప్ డెత్ ని జాతీయ మానవ హక్కుల కమిషన్ నిర్ధారణ చేసి కారకులైన సిఐ, ఎస్సై, పోలీసులపై 302 సెక్షన్‌ల కింద కేసులు నమోదు చేసి విచారణ జరపాలని ఆదేశించినప్పటికీ ప్రభుత్వం చర్యలు చేపట్టడం లేదన్నారు. అనంతబాబు డోర్ డోరు డెలివరీ కేసును పున: విచారణ జరిపించడంలో చూపిస్తున్న ఉత్సాహం దళితుల కేసులపై లేదన్నారు. అట్రాసిటీ కేసుల్లో నష్టపరిహారం ఇచ్చేశామంటూ ఎస్పీలు వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. నష్టపరిహారం ఇచ్చి చేతులు కలుపుకుంటున్నారని నిందితులకు శిక్షలు వేసి బాధితులకు న్యాయం చేయారా అని ప్రశ్నించారు. దళితులపై జరిగిన దాడి కేసులను విచారించాలని కోరుతూ తాను అమరణ దీక్షకు దిగుతానన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత దేవాలయాల తొక్కిసలాటలోను, కల్తీపాలు, బాణాసంచా అగ్నిప్రమాదంలో చనిపోయారని, వీటిలో విచారణ జరిపించి, నిందుతులను కఠినంగా శిక్షించాలన్నారు.ఆకివీడులోని దళిత పేటలో రామాలయం నిర్మాణంలో స్థానికుల మనోభావాలకు వ్యతిరేకంగా ఎపి అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకష్ణం రాజు వ్యహరించిన తీరు సరికాదని హర్షకుమార్ అన్నారు. ఆ గ్రామంలో అధికంగా క్రైస్తవులు ఉండటం చేత అక్కడ రామాలయం కాకుండా స్థానిక ప్రజలకు కమ్యూనిటీ హాలును నిర్మించాలని స్థానికులు కోరగా ఆలయాన్నే నిర్మిస్తామంటూ అక్కడ ఇరువర్గాల మధ్య ఘర్షణలు ప్రోత్సహించడం సరికాదన్నారు. ప్రజాప్రతినిధులు ప్రజల అవసరాలకు మేరకు పనిచేయాలన్నారు. .

**ప్రవీణ్ పగడాల సంస్మరణ సభ అడ్డుకోవద్దు**

ఈనెల 24న స్థానిక లూథరగిరిలో ఏర్పాటుచేస్తున్న ప్రవీణ్ పగడాల సంస్మరణ సభను ప్రభుత్వం అడ్డుకోరాదని హర్షకుమార్ కోరారు. శాంతియుతంగా నిర్వహించుకునే సంస్మరణ సభకు అడ్డంకులు పెట్టొద్దని కోరారు. పునర్విక విషయంలో క్రౌడ్ ఫండ్ కార్యాక్రమంలో రూ.10కోట్లు సమీకరించిన తర్వాత ప్రభుత్వం స్పందించిందని, ప్రతి సారి క్రౌండ్ ఫండ్ అనేది సాధ్యం కాదన్నారు. ఇలాంటి వారిని ఆదుకోవడానికి ప్రభుత్వమే ముందుకు రావాలన్నారు. ప్రభుత్వమే ఒక పాలసీ తీసుకువచ్చే విధంగా ఎస్ ఎంఎ స్క్రీనింగ్ పేరుతో ఉద్యమ కార్యక్రమాన్ని సోషల్ జస్టిస్ సంస్థకు చెందిన ప్రదీప్ చేపట్టారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రదీప్ మాట్లాడుతూ పునర్విక వంటి కేసుల్లో ప్రభుత్వమే స్పందించి ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల నుండి ఒత్తిడి తెచ్చే విధంగా ఎస్ ఎం ఎ స్క్రీనింగ్ నినాదంతో పోరాటం చేస్తామన్నారు. ఈ సమావేశంలో జివి శ్రీరాజ్, జివి సుందర్, పెదపేట గ్రామానికి చెందిన ఎండి ఇస్మయిల్, మత్త రాజ్‌కుమార్, రాజేష్‌కన్నా, డేవిడ్ మనోహర్, పీతల రాజు, గోపి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## అగ్ని బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే శిరీష దేవి ఆర్థిక సాయం

**కూనవరం,పెన్ పవర్,మార్చి 14.** అగ్నిప్రమాదానికి తాటాకు ఇల్లు దగ్ధమై సర్వం కోల్పోయి నిరాశ్రయులైన మండలంలోని వెంకన్నగూడెం గ్రామానికి చెందిన సోడే అర్జున్ కుటుంబం.అగ్నికి ఆహుతై సర్వం కోల్పోయిన కుటుంబ విషయని తెలుసుకున్న కూనవరం టీడీపీ మండల టౌన్ ప్రెసిడెంట్ ఎచ్ రవి స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ కి విషయని చెప్పిన వెంటనే స్పందించి 10వేలు బాధిత కుటుంబానికి అందజేయమని పోన్ పే ద్వారా రవి అకౌంట్లో వేశారు. సోడే అర్జున్ కుటుంబానికి తక్షణ సహాయంగా రవి 10వేలు అందజేశారు.

# బలుసులమ్మ దీవెనలతో అందరూ బాగుండాలి : కలెక్టర్ నాగరాణి.





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 14:** తాడేపల్లిగూడెం గ్రామదేవత శ్రీ శ్రీ బలుసుల అమ్మవారి చల్లని దీవెనలతో ప్రజలందరూ బాగుండాలని పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకాంక్షించారు. అమ్మవారి జాతర మహోత్సవాలలో శుక్రవారం రాత్రి కలెక్టర్ పాల్గొన్నారు. స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, కూటమి నాయకులు,ఆలయ నిర్వాహకులు కలెక్టర్ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతో వైభవంగా నిర్వహిస్తున్న బలుసుల అమ్మవారి జాతరలో పాల్గొనటం ఆనందంగా ఉందని అన్నారు. ప్రజలలో భక్తి పారవశ్యం కనిపిస్తుందని,ఇలాంటి ఉత్సవాల ద్వారా ఆధ్యాత్మిక చైతన్యం వెల్లివిరుస్తుందని ఈ సందర్భంగా కలెక్టర్ వ్యాఖ్యనించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కూటమి నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# దుమ్మెత్తి పోస్తున్నా... పట్టించుకోరా !



**రహదారి నిర్మాణంలో నిర్లక్ష్యం**

**సీతానగరం, పెన్ పవర్, మార్చి 14:** అంగట్లో అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శని ఉన్నట్లు.. రహదారి నిర్మాణం జరుగుతుందని గ్రామస్తులు ఆనందం పడుతున్నా. రహదారి నిర్మించే పనులలో గుత్తేదారుల నిర్లక్ష్యం కారణంగా స్థానిక గ్రామస్తులతో పాటు వాహనదారులు ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. రహదారి పనులు నత్తనడకన జరగడంతో రహదారి పైన ప్రయాణించాలంటే స్థానిక ప్రజలు ఇబ్బందులు తప్పడం లేదు. రహదారిపై వెళ్తుంటే రహదారి మొత్తం దుమ్ము లేచి వెనక వచ్చే వాహనాలకు అనేక ఇబ్బందులతో పాటు స్థానిక ఇళ్లల్లోకి రహదారిపై దుమ్ము వెళ్లి తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాలు పరిశీలిస్తే సీతానగరం మండల కేంద్రమైన. ఏటుగట్టు రహదారి 12 కోట్ల రూపాయలతో పురుషోత్తపట్నం నుండి కొంతవరకు పూర్తి కాగా వంగలపూడి నుంచి సింగవరం ఏటిగట్టు వరకు ఈ నిర్మాణం చేయాల్సి ఉంది. అయితే సదరు గుత్తేదారుడు రహదారి పనులు వేగంగా ప్రారంభించినా గత వారం పది రోజులు గా పనులు నిలిచిపోవడం జరిగింది. అంతేకాకుండా రహదారి పైన వేసిన లేయర్లను తడపకపోవడంతో నిత్యం రహదారిపై దుమ్ము లేచి ప్రయాణికులతో పాటు వాహనదారులకు కూడా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. ఏది ఏమైనా భారీ వాహనం రహదారిపై వెళ్తే వెనుక వైపు కిలోమీటర్లమేర దుమ్ము లేచి కళ్ళు కనిపించని పరిస్థితులు ఏర్పడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే రహదారికి ఇరువైపులా ఉన్న ఇళ్లల్లోకి దుకాణాల సముదాయానికి దుమ్ము లేచిపోతుందని స్థానికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి తడపాల్సిన అవసరం ఉంది. ఈ రహదారిని రోజుకు రెండు మూడుసార్లు తడిపితే రహదారి నిర్మాణం గట్టిగా ఉండడంతో పాటు దుమ్ము రాకుండా ఉంటుందని స్థానికులు తెలియజేస్తున్నారు. రహదారి నిర్మాణంలో ప్రత్యేక శ్రద్ధ చూపి రహదారి నిర్మాణం గట్టిగా ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు వాహనదారులు కోరుతున్నారు. అలాగే ఈ రహదారిపై దుమ్ము రాకుండా పూర్తిస్థాయిలో తడపాల్సిన అవసరం ఉందని స్థానికులు భావిస్తున్నారు. అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.






# ఛ్చీ..పప్పులు ఉడకడంలేదు


- అంగన్ వాడీలకు అందని కందిపప్పు
- మార్చిలో ఎంఎల్ఎస్ పాయింట్ల ద్వారా నిలిచిన సరఫరా
- గత ప్రభుత్వ నిర్ణయంతో తంటా

**వీవైకాపా ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో తలెత్తిన ఇబ్బందులు ఇంకా వెంటాడుతూనే ఉన్నాయి..కందిపప్పు కార్డు దారులకే కాకుండా ..తాజాగా అంగన్ వాడీ కేకాకుండా ..అంగన్‌వాడీ కేంద్రాలకూ కందిపప్పు నిలిచిపోయింది.కేటాయింపులు సక్రమంగా లేక పోవడంతో చిన్నారులకు పౌష్టికాహారం అందడం గగనంగా మారింది.పౌరసరఫరాల శాఖ సరఫరాలో నెలకొన్న జాప్యం కారణంగా ఈనెలలో కూడా సరఫరా అయ్యేపరిస్థితి కనిపించడంలేదు.దీంతో పెదపాడు మండలం వసంతవాడ సెక్టార్ పరిధిలోని కేంద్రాల్లో అమలు చేయాల్సిన మెనూ మారిపోయింది.,చిన్నారులకు ఏమి పెట్టాలో అర్థం కావడం లేదని కార్యకర్తలు అయోమయంలో పడ్డారు.**

**ఏలూరు మార్చి 14 పెన్‌పవర్ :** వైకాపా ప్రభుత్వం చివరి రెండేళ్లు బియ్యం కార్డుదారులకు అరకొరగానే ఎన్నికల ముంగిట పూర్తిగా నిలిపేసింది.అంగన్ వాడీ కేంద్రాలకు సరఫరా చేసింది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అప్పటికే పౌరసరఫరాల గిడ్డంగుల్లో ఉన్న కందిపప్పు ,పంచదార,సరకుల నిల్వలను తూకం వెయించారు.ప్యాకెట్‌పై 50 నుంచి 100 గ్రాములు తగ్గడంతో నిల్వల మొత్తాన్ని తిరిగి సరైన పరిమాణంలో అందించేందుకు వెనక్కి పంపించారు.దీంతో అంగన్ వాడీ కేంద్రాలకు అప్పట్లో కందిపప్పు సరఫరా నిలిచిపోయింది.

**రుచించని వంటలు..తినలేని చిన్నారులు**

జిల్లా వ్యాప్తంగా 18 అంగన్ వాడీ ప్రాజెక్టులు ఉన్నాయి.వీటి పరిధిలో మొత్తం 3889 అంగన్ వాడీ కేంద్రాలున్నాయి.వీటిలో పిల్లలకు మద్యాహ్న భోజనం కింద అన్నం దోసకాయపప్పు,మంగళవారం టమోట పప్పు,బుధవారం అన్నం ,ఆకుకూర పప్పు,గురువారంఆకుకూర,కూరగాయలతో సాంబారు,శుక్రవారం అన్నం బీరకాయలేదా సొరకాయపప్పు,మునగాకు లేదాపాలకూరతోసాంబారు,శనివారం వెజిటబుల్ రైస్ ఆకుకూర,కూరగాయలతో సాంబారు అందించాలి బాలింతలుగర్భవతులకు ప్రతినెలా టిహెచ్ ఆర్ (టేక్ హౌం రేషన్ )కింద నెలకు 3కేజీలబియ్యం, పప్పు 1కేజీ ,ఆయల్ 500 ఎం.ఎల్,పాలు 5లీటర్లు, కోడిగుడుడ్లు ఖర్జూరం,250 గ్రాములు, అటుకులు 1 కేజి,అందిస్తున్నారు.భోజన సమయంలో చిన్నారులకు అందించేందుకు ప్రతి కూరకు కందిపప్పు అవసరం.పరఫరా నిలిచి పోవడంతో మెనూ అమలు తీరు మారింది.కందిపప్పు లేకుండా కూరలు వండి వడ్డిస్తుండటంతో కొందరు చిన్నారులు తినలేక పోతున్నారు. జిల్లాలో అంగన్ వాడీ కేంద్రాల్లో మెనూ సరిగా అమలు కాకపోవడంపై జిల్లా ఉమన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ అధికారిణి పి.శారదను వివరణ కోరడానికి ప్రయత్నించగా ఆమె అందుబాటులోకి రాలేదు



# ప్రతి ఒక్కరూ తమవిధుల పట్ల బాధ్యతగా ఉంటేనే భవిష్యత్తుకు భద్రత ఉంటుంది.






అస్సాగో ఇండస్ట్రీస్ ఎండీ అశీష్.

**గోకవరం పెన్ పవర్ మార్చి 13 :--** ప్రతి కార్మికుడు ఉద్యోగి విధుల పట్ల బాధ్యతతో బహు జాగ్రత్తగాఉన్న నాడు భవిష్యత్తుకు భద్రత ఉంటుందని అస్సాగో ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ ఆశిష్ అన్నారు. 55వ జాతీయ భద్రతావారోత్సవంలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల్లో భద్రతపై అవగాహన పెంపొందించేందుకు మరియు సురక్షిత మైన పని వాతావరణాన్ని కల్పించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈభద్రతా వారోత్సవాల్లో ఎండి ఆశిష్ పలు సేవా కార్యక్రమాలు చేపట్టడంతో పాటు అవగాహన కల్పించారు. అనంతరం ఉద్యోగుల కోసం వ్యాసరచన, క్విజ్ పోటీలు, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని భద్రత ప్రాముఖ్యత పై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. అనంతరం నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే పరిశ్రమలో ప్రమాద పరిస్థితుల్లో ఎలా స్పందించాలో తెలియజేయడానికి మాక్ డ్రిల్స్ నిర్వహించి ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఉద్యోగుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు డా. అగ్రవాలా ఐ హాస్పిటల్ సహకారంతో ప్రత్యేకంగా వైద్య శిబిరం నిర్వహించి ఉద్యోగులకు ఆరోగ్య పరీక్షలు చేశారు.


సమీపంలోని ఐటీఐ కళాశాలలు మరియు పాఠశాల ల్లో భద్రతపై విద్యార్థులకు ప్రమాదాల నివారణ, భద్రతా నియమాలు మరియు రోజువారీ జీవితంలో పాటించాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు భద్రతపై ముఖ్యమైన సూచనలు అందించారు. డి ఎఫ్ ఓ ఎం.ఎల్. కింగ్, ఇండస్ట్రీస్ డైరెక్టర్ రమణ, డిస్టిలరీ ఆఫీసర్ దుర్గాప్రసాద్, గుమ్మల్లదొడ్డి పంచాయతీ కార్యదర్శి రమణకుమారి తదితరులు పాల్గొని భద్రత ప్రాముఖ్యత పై ఉద్యోగులకు అవగాహన కల్పించారు.

అస్సాగో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజ్‌మెంట్ లోని ఎండీ అశీష్ ఎప్పుడూ ఉద్యోగుల భద్రత సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని వారి మార్గదర్శకత్వంలో సంస్థలో భద్రతా చర్యలు క్రమం తప్పకుండా అమలు చేస్తున్నట్టు వివరించారు.

ఈ 55వ జాతీయ భద్రతావారోత్సవం ద్వారా సంస్థలో భద్రతపై మరింత చైతన్యం పెరిగిందని, భవిష్యత్తులో కూడా ఇటువంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని సంస్థ ప్రతినిధులు మరియు వైస్ ప్రెసిడెంట్ వి.కె. శుక్లా ప్రకటించారు. ఈ కార్యక్రమాశీ విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ఎ వి పి పుల్లారెడ్డి,జి ఎమ్ – డి మూర్తి , జి ఎమ్ – ఇ ఆకాష్‌దీప్ సింగ్, హెచ్ ఆర్ మేనేజర్ సన్యాసి రావు,ఎస్ ఓ భవాని శంకర్, హెచ్ ఎస్ ఇ మేనేజర్ సూర్య స్వామి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# జల్ శక్తి హేకథాన్ 2025 అవార్డుకు నిట్ ఆచార్యుడు ఎంపిక



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 14:**నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)లోని కెమికల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ఆచార్యుడు డాక్టర్ వినోథ్ కుమార్ రాజా జల్ శక్తి హేకథాన్ 2025 అవార్డుకు ఎంపికయ్యారు. ఈయన సమర్పించిన ఇండిజెనస్ లో–కాస్ట్ బెంటోనైట్ ఆధారిత మల్టీచానల్ సిరామిక్ ట్యూబులర్ మెంబ్రేన్స్ ద్వారా డీసెంట్రలైజ్డ్ మురుగునీటి శుద్ధి అనే వినూత్న ప్రాజెక్ట్‌కు ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు లభించింది. భారత ప్రభుత్వ జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 23న న్యూఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ (డి ఏ ఐ సి,) లో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర జల శక్తి మంత్రి చేతుల మీదుగా ఈ ప్రతిష్టాత్మక అవార్డును డాక్టర్ వినోథ్ కుమార్ రాజా అందుకోవటంతోపాటు రూ లక్ష నగదు బహుబహతిని కూడా అందుకొనునున్నారు.

జల వనరుల సంరక్షణ మరియు మురుగునీటి శుద్ధి రంగంలో ఆచార్యులు.డాక్టర్ వినోథ్ కుమార్ రాజా చేసిన పరిశోధన ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. అవార్డుకు ఎంపికైన వినోథ్ కుమార్ రాజా ను ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.వి. రమణ రావు, రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్ (రిసెర్చ్ & కన్సల్టెన్సీ) ప్రొఫెసర్, డాక్టర్ జి. రవి కిరణ్ శాస్త్రి, పలువురు డీన్లు, విభాగాధిపతులు, ఆచార్యులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ విజయం సంస్థకు మరింత గౌరవం తీసుకొచ్చిందని, భవిష్యత్తులో ఇలాంటి పరిశోధనాత్మక విజయాలు మరిన్ని సాధించాలని వారు ఆకాంక్షించారు.

# రోడ్ వేసి బెరమ్స్ మరిచారు




**ఏలూరు మార్చి 14 పెన్‌పవర్ :** రహదారులు భవనాల శాఖ పెదపాడు మండలం కొత్తూరు నుండి పెదపాడు వెళ్లే ప్రధాన రహదారి ప్రమాదకరంగా మారింది.సుమారు 10 కిలోమీటర్ల తారు రోడ్ వేశారు.కానీ దానికి ఇరువైపులా బెర్మ్‌లు వేయక పోవడంతో ప్రమాదాలకు నిలయంగా మారాయి.ద్విచక్ర వాహనదారులు,రవాణా వాహనాలు వేగంగా వస్తే ప్రమాదాలకు గురికావాల్సిందే.రోడ్‌కు ఇరువైపులా గ్రావెల్ తో బెర్మ్‌లు నిర్మించాల్సి ఉండగా ..చేయలేదు.అధికారులు స్పందించి రహదారి కి ఇరువైపులా సైడ్ బెరమ్స్ ఏర్పాటు చేయాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

# 2 వరోజు ఉత్సాహభరితంగా కొనసాగుతున్న 12వ అంతర్ కళాశాల క్రీడలు, ఆటల పోటీలు







**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 14.**డా. వై.ఎస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న 12వ అంతర్ కళాశాల క్రీడలు మరియు ఆటల పోటీలు శనివారం రెండవ రోజు ఉత్సాహభరితంగా కొనసాగాయి. పశ్చిమ గోదావరి జిల్లా వెంకటరామన్నగూడెంలోని ఉద్యాన కళాశాల ఆతిథ్యమిస్తున్న ఈ పోటీలలో విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న పలు కళాశాలల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.

రెండవ రోజు నిర్వహించిన బ్యాడ్మింటన్ పోటీల్లో పురుషుల విభాగంలో వెంకటరామన్నగూడెం ఉద్యాన కళాశాల జట్టు విజేతగా నిలవగా, అనంతరాజుపేట ఉద్యాన కళాశాల జట్టు రన్నరప్‌గా నిలిచింది. మహిళల విభాగంలో కూడా వెంకటరామన్నగూడెం ఉద్యాన కళాశాల జట్టు విజేతగా నిలిచి ద్వంద్వ విజయాన్ని నమోదు చేసుకుంది. అనంతరాజుపేట ఉద్యాన కళాశాల జట్టు రన్నరప్‌గా నిలిచింది. జావెలిన్ త్రో పురుషుల విభాగంలో పార్వతీపురం ఉద్యాన కళాశాలకు చెందిన నాని శ్రీహర్ష మొదటి స్థానం సాధించగా, పులివెందుల ఉద్యాన కళాశాలకు చెందిన ప్రశాంత్ రెండో స్థానం, వెంకటరామన్నగూడెం ఉద్యాన కళాశాలకు చెందిన రాహుల్ మూడో స్థానం సాధించారు. మహిళల విభాగంలో పార్వతీపురం ఉద్యాన కళాశాలకు చెందిన మౌనిక మొదటి స్థానం దక్కించుకోగా, వెంకటరామన్నగూడెం ఉద్యాన కళాశాలకు చెందిన అంబిక రెండో స్థానం, పార్వతీపురం ఉద్యాన కళాశాలకు చెందిన లక్ష్మి మూడో స్థానం సాధించారు.

800 మీటర్ల పరుగుపందెంలో పురుషుల విభాగంలో అనంతరాజుపేట ఉద్యాన కళాశాలకు చెందిన తేజ మొదటి స్థానాన్ని కైవసం చేసుకోగా, వెంకటరామన్నగూడెం ఉద్యాన కళాశాలకు చెందిన ప్రియవర్త్ సింగ్ రెండో స్థానం, అనిల్ నాయక్ మూడో స్థానం సాధించారు. మహిళల విభాగంలో చినలతరిపి ఉద్యాన కళాశాలకు చెందిన సమీర మొదటి స్థానం సాధించగా, వెంకటరామన్నగూడెం ఉద్యాన కళాశాలకు చెందిన యమున రెండో స్థానం, అనంతరాజుపేట ఉద్యాన కళాశాలకు చెందిన హారిక మూడో స్థానం పొందారు.

ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ మరియు పోటీల నిర్వహణ కార్యదర్శి డా. చలపతి రావు మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు విశ్వవిద్యాలయం ఈ పోటీలను నిర్వహిస్తోందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఆయన ఆకాంక్షించారు. క్రీడా పోటీలు ఆదివారం కూడా కొనసాగనున్నాయి. ఈ కార్యక్రమంలో డా వై ఎస్ ఆర్ ఉద్యాన విశ్వ విద్యాలయం ఉపకులపతి డా ధనుంజయ రావు, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫ్ఫైర్స్ డా మధుమతి , డీన్ ఆఫ్ పిజి స్టడీస్ డా సూర్యకుమారి,డీన్ ఆఫ్ హార్టికల్చర్ డా.ప్రసన్న కుమార్ మరియు ఇతర యూనివర్సిటీ ఆఫీసర్స్ ఆసక్తిగా అన్ని ఆటల పోటీలు తిలకించారు.

# 15న రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ మార్చి 14:** సిరిగిందలపాడులో ఈ నెల 15న ఆదివారం ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నట్లు రామకృష్ణమిషన్ కార్య దర్శి స్వామి పరిజ్ఞేయనంద మహరాజ్ తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నిర్వహించే ఈ వైద్యశిబిరంలో గుండె, చెవి, ముక్కు, గొంతు, ఎముకలు, కీళ్లు, మూర్ఛ, చర్మ వ్యాధులతో పాటు స్త్రీలు, పిల్లల వ్యాధులకు వైద్యులు ఉచితంగా వైద్యసేవలందిస్తారన్నారు. డాక్టర్ సలహా మేరకు ఈసీజీ, ఎక్స్రే, రక్తపరీక్షలు, ఫిజియోథెరపీ సేవలను అందిస్తామన్నారు.వేమగిరికి చెందిన పరమహంస యోగానంద నేత్రాలయం వారిచే ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

# గోకవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రౌతు పండు గుండెపోటు తో మృతి.





**గోకవరం పెన్ పవర్ మార్చి 13:–** గోకవరం ది ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రౌతుపండు శుక్రవారం గుండెపోటుతో మరణించారు. పండు మరణ వార్త వినగానే గోకవరంలోని మీడియా సభ్యులందరూ ఒక్కసారిగా షాక్ కి గురై గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు పరుగులు తీశారు. పండు లేదు అనే వార్త తెలిసిన ప్రతి ఒక్క మీడియా సోదరుడు కంటతడి పెట్టి ప్రెస్ క్లబ్ ను ఒక ఆదర్శ ప్రెస్ క్లబ్ గా తీర్చి నడిపిస్తున్న వ్యక్తి ఒక్కసారిగా మన మధ్య లేకపోవడం బాధాకరమని ఎవరికి వారే గుండెల్లో ఉన్నబాధను కన్నీళ్ళరూపంలో వెళ్లగక్కరు. ఇదిలా ఉండగా గత నెల రోజుల క్రితం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రౌతుపండుకి గుండెపోటు రావడంతో వైద్యులు స్టాంట్స్ వేశారు దీనితో పండు కోలుకుని ఇంటికి చేరుకున్నారు, పండు తిరిగి నిబద్దతగా తన విధుల్లో తలమునకలై ఉండగా శుక్రవారం రాత్రి మరోమారు గుండె నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు స్నేహితులు గోకవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అప్పటికే చనిపోయినట్లు వైద్యులు చెప్పడంతో ఒక్కసారిగా గోకవరం మండలం విషాధషాయాలు అలుముకున్నాయి.

# అక్రమ గ్యాస్ కొరతను నివారించాలి. సిపిఐ




**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 14.** అమెరికా ఇరాన్ యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో భారత దేశంలో భారీగా గ్యాస్ కొరత సృష్టించి 1500 నుంచి 3000 రూపాయలకు గృహ వినియోగదారులకు అంతకుమించి వ్యాపారులకు బ్లాక్ మార్కెట్లో అమ్మడం జరుగుతుందని దీని వెంటనే అరికట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం సీతారాం ప్రసాద్ తాడేపల్లిగూడెం పట్టణ సిపిఐ కార్యదర్శి మండల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈరోజు స్థానిక బస్టాండ్ సమీపంలో గ్యాస్ కొరత ను నివారించాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోడీ పెరుగుతున్న ధరలను అక్రమ గ్యాస్ కొరతసృష్టిని నివారించడంలో విఫలమయ్యారని, అంతేకాకుండా నిత్యవసర వస్తువుల ధరలు డీజిల్ పెట్రోల్ వంటివి కూడా పెరుగుతున్నాయని వీటిని తక్షణం అరికట్టించాల్సిన బాధ్యత ప్రధాన మోడీ దె అని వారు అన్నారు. జరుగుతున్న ఈ యుద్ధంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మూలంగా జననాష్టం, ప్రాణనాష్టం, ఆస్తి నష్టం విపరీతంగా జరుగుతుందని ఈ యుద్ధాన్ని అరికట్టాల్సిన బాధ్యత కూడా ట్రంప్ దే అన్నారు. భారతదేశంలో గ్యాస్ ఏజెన్సీల వద్ద, గోడౌన్స్ వద్ద ప్రజలు ఇప్పటికే భారీ గా క్యూ కడుతున్నారని, అనేక రెస్టారెంట్లు హోటల్స్ లో టిఫిన్ భోజనం ధరల రేట్లు పెంచి

నందున ప్రజల వాటిని కొనలేని తినలేని స్థితిలో ఉన్నారని దీన్ని వెంటనే అరికట్టాలను వారు కోరారు. కేంద్ర ప్రభుత్వానికి మద్దతు గా ఉన్న కూటమి ప్రభుత్వం వెంటనే కేంద్ర ప్రభుత్వానికి నివేదించి రేట్లు పెరుగుదలను నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూడి వెంకట్రావు ,వడ్డాది మేరీ,నాగరాజు నాగలక్ష్మి, జి దానారావు ,దేవ సత్యనారాయణ, సీత ఎన్ రవి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# గాడి తప్పుతున్న వీధిదీపాల నిర్వహణ



**ఏలూరు మార్చి 14 పెన్‌పవర్ :** పల్లెల్లో వీధి దీపాల నిర్వహణ గాడితప్పుతోంది. విద్యుత్ స్దంబాలపై పగటి పూట కూడా వెలుగుతున్నాయి. వీధి దీపాల నిర్వహణను పర్యవేక్షించే అధికారులు కానరావడంలేదు. పెదపాడు మండలం కొత్తూరు, కొత్తముప్పర్రు, తోటగూడెం, జయపురం, కొణికి, సకలాకొత్తపల్లి, గ్రామాల్లో పగటిపూటే లైట్లు వెలుగుతున్నాయి. ఈ పరిస్దితిని డిప్యూటీ ఎంపిడివో వసంత కుమారి వద్ద ప్రస్తావించగా కార్యదర్శులతో సమీక్షించి వీధి దీపాలు పగటి పూట వెలగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు

# బాలు అక్కిస కు ప్రతిష్టాత్మకమైన జాతీయస్థాయి హ్యూమన్ రైట్స్ ఎక్సలెన్సి అవార్డు.

* బాలు కి పలువురు అభినందనలు




**గోకవరం పెన్ పవర్ మార్చి 13 :--** హ్యూమన్ రైట్స్ వాచ్ గ్లోబల్ బాలు అక్కిస కి హ్యూమన్ రైట్స్ ఎక్సలెన్సి అవార్డు వరించింది. ఒడిశా రాజధాని భువనేశ్వర్ నందు జరిగిన జాతీయ కాన్ఫరెన్స్ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ న్యూఢిల్లీ గౌరవ మెంబెర్ డాక్టర్ .జస్టిస్ బైదూట్ రంజాన్ సారంగి చేతుల మీదగా వివిధ వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన మానవ హక్కుల కార్యకర్తలు సమక్షంలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము పోలవరం జిల్లా, రంపచోడవరం కి చెందిన బాలు. అక్కిస డైరెక్ట్ హ్యూమన్ రైట్స్ వాచ్ గ్లోబల్ కు ఈ జాతీయ సెమినార్ లో పాల్గొనే అవకాశం దక్కింది. ఈ కార్యక్రమం లో ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల అమలు మరియు వాటి ఉల్లంఘనకి సంబంధించిన అంశాల మీదను విస్తృతంగా చర్చించడం జరిగింది. అనంతరం వక్తలు మాట్లాడుతూ అణగారిన వర్గాల మానవ హక్కుల పరిరక్షణకు కు సామాజిక న్యాయం, మానవ హక్కుల ప్రచారం,సంరక్షణ కొరకు విస్తృతంగా కృషి చేస్తున్నందుకు గాను బాలు అక్కిస కి హ్యూమన్ రైట్స్ ఎక్సలెన్సి అవార్డు ను ప్రధానం చేసి నట్లు వక్తలు ప్రశంసించినారు ఇటువంటి మానవతా విలువలు కలిగి సమాజ శ్రేయస్సుకోసం పోరాడుతూ, ప్రతీ ఒక్కరికి వారి హక్కులను కాపాడటం లో ముందుండే బాలు. అక్కిస లాంటి కార్యకర్తలు అవసరమని కొనియాడారు. ఈ కార్యక్రమం లో భాగంగా హ్యూమన్ రైట్స్ ఫ్రెంట్ ఇండియా చైర్మన్ మనోజ్ జెన హిండాల్కొ వంటి పెద్దలు మరియు భారతదేశం నలుమూలల నుంచి ప్రముఖ మానవ హక్కుల కార్యకర్తలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అవార్డు గ్రహీత బాలు అక్కిస కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల మహ సభ వ్యవస్థాపక అధ్యక్షులు మాదే రామచంద్రరావు, ప్రముఖ న్యాయవాది మర్రి బాబ్జి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షులు జాస్మిన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ బత్తిన రామకృష్ణ బాలు అక్కిస కు శుభాకాంక్షలు తెలిపారు.

# చిన్నారులకు పోషకాహారం అందించాలి..

* ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 14:** ప్రభుత్వం అందించే మద్యాహ్న భోజన పథకంలో ఇలాంటి లోపాలు లేకుండా చిన్నారులకు పోషకాహారం అందించాలని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలనులో మద్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు అందించే భోజన వసతులను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బాలికలతో కలిసి ఆయన స్వయంగా భోజనం తిన్నారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భోజనం ఎలా ఉంది రోజూ ఇలానే ఉంటుందా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని అడిగారు. అనం తరం విద్యార్థులు భోజనం బాగుందని సంతృప్తి వ్యక్తం చేయగా తమకు సైకిల్ స్టాండ్ లేక తమ సైకిల్స్ ఎండ వానలకు పాడైపోతున్నాయని తమకు రోడ్డు వేయించాలని కోరారు. వెంటనే సైకిల్ షెడ్ ఏర్పాటు చేయడంతోపాటు రోడ్డు నిర్మాణం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప ప్రసాద్, పుల్లా బాబి, అడ్డగర్ల సూరి, పిడుగు రామ్మోహన్ బ్రదర్స్, ప్రదానోపాద్యాయులు ఎస్ఎస్ శ్రీనివాస్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సీతపల్లి గడి బాపనమ్మ తల్లి జాతర మహోత్సవాల ప్రారంభం





* పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి
* కోలాటంలో పాల్గొని సందడి

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, మార్చి 14:** గిరిజన ప్రాంతాల్లో విశేష ప్రాచుర్యం పొందిన సీతపల్లి మాతృశ్రీ గడి బాపనమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ సిబ్బంది ఆమెకు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి గడి బాపనమ్మ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో వెలసిన గడి బాపనమ్మ అమ్మవారి ఆలయం అత్యంత పురాతనమైనదిగా, విశిష్టత కలిగినదిగా పేర్కొన్నారు. ఇటువంటి జాతరలు దేశ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే ఆధ్యాత్మిక వేడుకలని తెలిపారు. సీతపల్లి శ్రీ గడి బాపనమ్మ దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 14 నుండి 18 వరకు ఉగాది శుభాకాంక్షలతో జాతర మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాతరకు వేలాదిగా భక్తులు తరలివస్తారని చెప్పారు. జాతర సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలకు తన వంతుగా ఇప్పటికే రూ.1 లక్ష విరాళంగా అందజేసినట్లు పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి కూడా సహకరిస్తానని హామీ ఇచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా పారదర్శకంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

**కోలాటంలో పాల్గొన్న ఎమ్మెల్యే**

జాతర ప్రారంభోత్సవం అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కోలాటం కార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పాల్గొని భక్తులతో కలిసి కోలాటం ఆడారు. కోలాటం బృందం సభ్యులు ఆమెకు సంప్రదాయబద్ధంగా ఆహ్వానం అందించారు.

**ప్రత్యేక వైద్య శిబిరం ప్రారంభం**

జాతర సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే శిరీషాదేవి ప్రారంభించారు. భక్తులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది చిత్తశుద్ధితో సేవలు అందించాలని సూచించారు. జాతరలో పాల్గొనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీకి ఆదేశించారు.

**భక్తులకు చీరల పంపిణీ**

సీతపల్లి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతర మహోత్సవాల సందర్భంగా భక్తులకు ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి చీరలు పంపిణీ చేశారు. భాను సప్లై కంపెనీ అధినేత బత్తిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కోలాటం బృంద సభ్యులు, భక్తులకు చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గడి బాపనమ్మ అమ్మవారి ధర్మకర్తల మండలి చైర్మన్ కుంజం బాపన్న దొర, సభ్యులు సిద్ధా వెంకన్న దొర, కారు లక్ష్మి, బొడ్డేటి భవాని, సత్యసుందరరావు, పెంటమ్మ, భాను సప్లై కంపెనీ అధినేత బత్తిన శ్రీనివాసరావు, టిడిపి అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు అడబాల బాపిరాజు, దేవస్థానం మాజీ చైర్మన్ పండా చెల్లన్న దొర (బాబి), టిడిపి మండల కార్యదర్శి కోసు నాగన్న దొర, బొడ్డేటి వీరబాబు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి జి. సత్యరమేష్ తదితరులు పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి హాత్యాకాండ నిందితులను శిక్షించాలి

* ప్రభుత్వం స్పందించకపోతే అమరావతిలో పెద్ద ఎత్తున మాదిగలు ఉద్యమం
* మీడియా సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 14:** దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీకి వెన్ను దన్నుగా నిలుస్తూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మూల కారణమైన మాదిగల పట్ల కూటమి ప్రభుత్వం వివక్షత పాటిస్తుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు ఆవేదన వ్యక్తం చేశారు. గత 20 నెలల్లో రాయలసీమ , ఇతర జిల్లాల్లో 15 మంది కుమారు 15 మంది మాదిగ సామాజిక వర్గాల క్రూరంగా హత్యలు, అత్యాచార సంఘటనలు జరిగినప్పటికీ నిందితులపై ప్రభుత్వం ఇంతవరకు చర్యలు తీసుకోక పోవడం దారుణం అన్నారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా నగరానికి విచ్చేసిన సందర్భంగా శనివారం ఆయన స్థానికంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రాయలసీమ జిల్లాల్లో ని కర్నూలు, నెల్లూరు జిల్లాలో కొందరు దుండగులు ట్రాక్టర్ల తో ఢీ కొట్టి కత్తులు, ఇనప రాడ్లతో దాడులు చేసి పాశవికంగా మాదిగ కుల వ్యక్తులను చంపి వేసిన నిందితులపై 43 రోజుల గడిచినప్పటికీ చర్యలు లేవన్నారు. దారుణ హాత్యాకాండ కు గురైన వారిలో చిప్పగిరి లక్ష్మీనారాయణ, జానకి ,గోవిందమ్మ, సతీష్ 13 మంది మాదిగ వర్గీయులు బలయ్యారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి ఐదు నెలల్లో కఠినంగా శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలని, అదే విధంగా బాధిత కుటుంబాలకు కోటి రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని, కుటుంబానికొక ఉద్యోగం ఇవ్వాలని, భూమి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వానికి కుడి భుజం గా ఉన్న ఎంఆర్పిఎస్ నాయకుడు కృష్ణ మాదిగ ఒకటి రెండు బాధిత కుటుంబాలను పరామర్శించి మామ అనిపించడం శోచనీయమన్నారు ఇదే డిమాండ్ తో గత 45 రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా విజయవాడ, నెల్లూరు, కర్నూలు, కాకినాడలో మాదిగ సామాజిక, ప్రజాసంఘాలతో మాదిగల ఆత్మగౌరవ గర్జన సభలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం 15 రోజుల్లో స్పందించాలని, లేనియెడల అమరావతిలో రాష్ట్ర వ్యాప్తంగా మాదిగ సామాజిక వర్గాలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఉందుర్తి సుబ్బారావు మాట్లాడుతూ, గత 20 నెలల్లో రాష్ట్రంలో సుమారు 15 మంది మాదిగ జాతి వ్యక్తులపై జరిగితే ప్రభుత్వం ఇంతవరకు స్పందించకపోవడం బట్టి వివక్షత కనబరుస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని లేనియెడల భవిష్యత్తులో రాష్ట్రంలోని 35 లక్షల మంది మాదిగ ల నుంచి భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కోడి కిషోర్, వంగల వీర్రాజు, తలారి నాని, హనుమంతరావు, ఎం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జి ఎస్ ఎల్ మెడికల్ కాలేజ్ కి సాక్షిటీవీ రిపోర్టర్ పండు మృత దేహం అప్పగించిన కుటుంబసభ్యులు





**పండు మృతి పట్ల పలువురు సంతాపం.**

**గోకవరం పెన్ పవర్ మార్చి 13:--** గోకవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రౌతు పండు గుండెపోటుతో శుక్రవారం రాత్రి మృతి చెందారు ముందుగా రౌతు పండు తన శరీరాన్ని వైద్య పరీక్షల కోసం భవిష్యత్ డాక్టర్లకు ఉపయోగపడేలా చేయాలని రాజానగరం సమీపంలో ఉన్న జిఎస్ఎల్ వైద్య కళాశాలకు దానం చేశాడు దాని ప్రకారం శనివారం జిఎస్ఎల్ మెడికల్ కాలేజీకి పండు మృతదేహాన్ని కుటుంబ సభ్యులు బంధువులు అప్పగించారు. 2017 లో గోకవరం మీడియా మిత్రులందరికి ఒక వేదిక ఉండాలనే సంకల్పంతో గోకవరం ప్రెస్ క్లబ్ ను స్థాపించి అధ్యక్ష బాధ్యతలు వహిస్తూ అఖిలపక్ష నేతలను సమన్వయ పరిచి మీడియా సోదరులందరికీ ఇండ్ల స్థలాలు ఉండాలనే సంకల్పంతో పనిచేసి సుమారు 20 మందికి ఇండ్ల స్థలాల సాధించడంలో అలుపెరగని ప్రయత్నం చేసి సాధించారు, అనంతరం మిగులు సభ్యులకు కూడా ఇండ్ల స్థలాలు కావాలనే ఒక సంకల్పంతో నిరంతర శ్రామికుడిగా ఆలోచన చేస్తూ తన ఆరోగ్యం బాగోకపోయినా ఫిబ్రవరి మొదటి శనివారం కూడా ప్రెస్ క్లబ్లో సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలం కావాలనే సంకల్పంతో ఐకమత్యంతో అందరూ ఉండాలని అందరిని కోరారు. ఇలా తన జీవితాన్ని మీడియా మిత్రుల శ్రేయస్సు కు అంకితం చేశారు. ఇలా మంచి ఆలోచనలతో విలువలతో కూడిన జీవితాన్ని గడిపిన పండు గుండెపోటుతో మృతి చెందడంతో మండలంలోని పలు పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు సామాజిక వేత్తలు గోకవరం కరెంట్ ఆఫీస్ సమీపంలో ఉన్న స్వగృహానికి చేరుకొని పండు మృతదేహానికి నివాళులర్పించారు.

# ఈనెల 24న పాస్టర్ ప్రవీణ్ పగడాల సంస్మరణ సభ

**హైకోర్టు ఆదేశించిన నేటి వరకు కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయని ప్రభుత్వం**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 14:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన, క్రైస్తవ సమాజాన్ని దిగ్భ్రాంతి గురి చేసిన పాస్టర్ ప్రవీణ్ పగడాల అనేక అనుమానాలను ప్రభుత్వం నివృత్తి చేయలేకపోతుందని, నిజాలను దాచిపెట్టే ప్రయత్నాలు చేస్తోందని మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ ధ్వజమెత్తారు. స్థానిక రాజీవ్ గాంధీ కళాశాలలో కాన్ఫరెన్స్ హాల్లో అయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ప్రవీణ్ పగడాల మృతి చెంది సంవత్సరం కావస్తునప్పటికీ మృతి పై అనుమానాలను ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే బయట పెట్టలేకపోతోందన్నారు. తాను హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు ఆదేశాల ప్రకారం కౌంటర్ అపిడ్విట్ దాఖలు చేయాల్సి ఉందని, అయితే నిజాలు, సాక్ష్యాధారాలు బయటప డతాయని నేటి వరకు దాఖలు చేయలేదన్నారు . ప్రవీణ్ పగడాల సభ నిర్వహించాలని యత్నాలు చేసినప్పటికీ ప్రభుత్వం పోలీసులు చేత బెదిరింపులకు , వేధింపులకు దిగుతోందని విమర్శించారు. ప్రవీణ్ మృతికి కారణం మతోన్మాదులు చేసారా , ప్రభుత్వం చేసిందా అనే అనుమానాలు క్రైస్తవ సమాజంలో నెలకొందని నిజం వెలుగులోకి రావాలని ఉద్యమిస్తున్నామన్నారు. మృతుని శరీరంపై అనేక గాయాలు ఉన్నాయని, పోస్టుమార్టం లో గాయాలు ఉన్నట్లుగా తెలుస్తుందని,ఆ నివేదిక కూడా బయటకు రాలేదని ఈ క్రమంలో ఈనెల 24వ తేదీన లూథరగిరి గ్రౌండ్స్ లో ప్రవీణ్ పగడాల సంస్మరణ సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కరపత్రం విడుదల చేశారు.



# కోళ్ల వ్యర్థాల వ్యాన్ సీజ్



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, మార్చ్ 14 ;** అక్రమంగా కోళ్లు వ్యర్థాలను తరలిస్తున్న వ్యానును సీజ్ చేసినట్లు జీలుగుమిల్లి ఎస్ఐ వి క్రాంత్ కుమార్ తెలిపారు. శనివారం ఆంధ్ర ,తెలంగాణ రాష్ట్ర సరిహద్దు తాటియా కులగూడెం వద్ద వాహనాల తనిఖీలలో గుర్తించినట్లు తెలిపారు . తెలంగాణ రాష్ట్రం అశ్వరావుపేట నుండి జంగారెడ్డిగూడెం వైపు వస్తున్న కోళ్లు వ్యర్థాల వ్యాను పై కేసు నమోదు చేసి డ్రైవర్ పి సాంబశివరావుని అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## జనంమేలు కోసమే జనసేన పుట్టింది:ఎమ్మెల్యే బొలిశెట్టి.



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 14.** జనం మేలు కోసమే జనసేన పుట్టిందని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వవిప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పెంటపాడు మండలం, ప్రత్తిపాడు గ్రామంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా విచ్చేసి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు మేలు చేయాలనే సంకల్పంతో జనసేన అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రికొణిదెల పవన్ కళ్యాణ్ ఆరోజు జనసేన పార్టీని ఏర్పాటు చేశారని అన్నారు. 2024లో నాటి అరాచక రాజకీయ పరిస్థితుల్లో, రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించాలనే లక్ష్యంతో జనసేన,టిడిపి బిజెపి పార్టీలను కలిపి కూటమిని ఏర్పాటు చేశారని అన్నారు. అవకాశం ఉన్నప్పటికీ, సీట్ల కంటే ప్రజా శ్రేయస్సు ముఖ్యమని భావించి 21 సీట్లు తీసుకొని, పోటీ చేసిన అన్నిచోట్ల గెలిచి జనసేన శక్తిని నిరూపించారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుల సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని గిరిజన గ్రామాల్లో నిర్వహించి,ఆయన స్వయంగా పాల్గొని ఆదర్శంగా నిలిచారని అన్నారు. జన సైనికుడిగా గర్వపడే విధంగా కార్యకర్తలు పని చేయాలని అన్నారు.ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆదుకునే విధంగా, పవన్ ఆ శయాలను సాధించే విధంగా కృషి చేయాలని అన్నారు. కూటమిలో అన్ని పార్టీలతోనూ స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. కొందరు వ్యక్తిగత భేషజంతో వ్యవహరించినప్పటికీ తాను పట్టించుకోనని,అందరి క్షేమం కోసం పనిచేస్తానని తెలియజేశారు.

**జన సైనికుడి కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సహకారం అందించిన ఎమ్మెల్యే.**

అల్లంపురం గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త పైడిశ్రీను ప్రమాదంలో మరణించగా అతని కుటుంబానికి ఎమ్మెల్యే శ్రీనివాస్ ఆయన సొంత నిధులు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పుల్ల బాబి, చెరుకూరి సోమశేఖర్, కొవ్వూరి లక్ష్మారెడ్డి, ఎంపీపీ కట్టు బోయిన వెంకటలక్ష్మి, కట్టు బోయిన ప్రసాద్, రాయపరెడ్డి మారుతి, దొరబంధం సురేష్, బురదశ్రీను, సుంకర ఏసు, పాలూరి గోపాల్, పసల శ్రీకృష్ణ, దాసరి శీను, కొంపెల్ల పుష్ప,దింతకుతి లీలావతి, జనసేన నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు

## మురుగు దాటి బడికి వెళ్లాల్సివస్తున్న చిన్నారులు

- కొత్తూరు పంచాయితీలో పారిశుధ్యం అధ్వాన్నం



**ఏలూరు మార్చి 14 పెన్ పవర్ :** గ్రామానికి బడి,గుడి ఎంత అవసరమో వాటిని ఏర్పాటు చేశాక బాగోగులు కూడా అంతే ముఖ్యం,పెదపాడు మండలం కొత్తూరు గ్రామంలోని చర్చివీధిలో ఉన్న అంగన్ వాడీ కేంద్రం ఉంది.చిన్నారులు కేంద్రానికి రావాలంటే భవనానం ముఖద్వారానికి ఇరువైపూలా ఉన్న రహదారులు ఇళ్లల్లో వాడే మురుగు పారక రోడ్లపై ప్రవహిస్తోంది.అంగన్ వాడీ కేంద్రానికి తమ పిల్లలను పంపాలంటే చిన్నారుల తల్లి తండ్రులు దోళనకు గురవుతున్నారు. అంగన్ వాడీ కేంద్రం పరిసరాలు అపరిశుభ్ర వాతావరణాన్ని తలపిస్తున్నా కొత్తూరు గ్రామ పంచాయితీ అధికారులకు చీమ కుట్టినట్టు లేదు.కొత్తూరు గ్రామ పంచాయితీకి రెగ్యులర్ కార్యదర్శి పదవీవరమణ చేసి దాదాపు 4 నెలలు కావస్తున్నా రెగ్యులర్ కార్యదర్శి నియామకం జరగక పోవడంతో కొత్తముప్పర్రు గ్రేడ్-4 కార్యదర్శిని ఇన్చార్జిగా నియమించారు.ఆయన అడపా దడపా కొత్తూరు గ్రామ పంచాయితీ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. అదనపు బాధ్యతలు అప్పగించినా ఎఫ్ ఎసి ఉత్తర్వులు లేక పోవడంతో సంతకాలకే పరిమిత మవుతున్నారు.గ్రామంలోని పారిశుధ్యం తాగునీరు,వీధి దీపాల నిర్వహణ పై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని గ్రామ స్థులు ఆరోపిస్తున్నారు.మరో పక్క , మండల అభివృద్ధి అధికారి ఆగష్టులో పదవీ విరమణ చేయనున్న నేపధ్యంలో ఆయన మండల కార్యాలయానికే పరిమిత మౌతూ గ్రామాలలో పర్యటించడంలేదని,డిప్యూటి ఎంపిడివోలపై బాధ్యత మోపుతున్నారనే ఆరోపణలు మండలంలోని సిబ్బంది నుండి వినవస్తోంది.నిత్యం చిన్నారులు అక్కడి మురుగు దాటి ంద్రానికి వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు.పంచాయితీ సిబ్బంది మురుగు నీటి కాల్వలను శుభ్రపరిచి మురుగు ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని అంగన్ వాడీ కేంద్రం సిబ్బంది, చిన్నారుల తల్లి తండ్రులు కోరుతున్నారు.

# తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో రెపరెపలాడిన జనసేన జెండా.



పోలీస్ ఐలాండ్ వద్ద జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే బొలిశెట్టి.



**తాడేపల్లిగూడెం.పెన్ పవర్. మార్చి 14 :**తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో ఊరు-వాడ,పల్లె-పట్నం లో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం జనసైనికులు ఘనంగా నిర్వహించారు.తాడేపల్లిగూడెం పోలీస్ ఐలాండ్ సమీపంలో జనసేన పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం వేడుకను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ హాజరయ్యారు.పట్టణ అధ్యక్షుడు కాశి ఆధ్వర్యంలో నిర్మించిన జనసేన స్థూపాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి,జనసేన జెండాను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే బొలిశెట్టి మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ 13 సంవత్సరాలుగా పార్టీ అధికారంలో లేనప్పటికీ రైతులకు, పేదవారికి,జన సైనికులకు అండగా నిలుస్తూ సొంత ధనాన్ని ఖర్చు చేసి పార్టీని నడిపారన్నారు.పవన్ నాయకత్వంలో నడిచే జనసైనికులంతా రూపాయి ఆశించకుండా సొంత సొమ్మును ఖర్చు చేసి పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటున్నారని,వారి కృషి వలనే పార్టీ పటిష్టంగా ఉందన్నారు. ఎక్కడ తగ్గాలో తగ్గి,ఎక్కడ ఎదగాలో ఎదిగి చూపించి అనేకమంది జన సైనికులకు భవిష్యత్తును ఇచ్చిన గొప్ప నాయకుడు పవన్ కళ్యాణ్ అన్నారు.నాలుగువేల కిలోమీటర్ల మేరా రహదారులు నిర్మించిన ఘనత పవన్ కళ్యాణ్ కి దక్కుతుందన్నారు.జనసైనికుల కుటుంబాల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని అధినేత పవన్ ఉద్యమి సభ్యత్వం నమోదు ద్వారా ప్రమాద బీమా రూ 5 లక్షలు ను రూపొందించారన్నారు.గిరిజన ప్రాంతాలు ఏర్పడి ఎన్నో ఏళ్ళు గడుస్తున్నప్పటికీ గిరి పుత్రులను పట్టించుకున్న నాథుడే లేడన్నారు. పవన్ అధికారంలోకి వచ్చిన తరువాత అటవీ శాఖపై పట్టుత్వం పెంచి గిరిజనులను ఆదుకునేందుకు గిరిజన ప్రాంతాల్లో ఉద్యానవన పంటలను ప్రోత్సహించి వారి ఆదాయం పెరుగుదలకు కృషి చేస్తున్నారని తెలిపారు. అడవి తల్లి బిడ్డ కార్యక్రమం ద్వారా గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన,రోడ్ల అనుసంధానం మెరుగుపరచడంతో వారి అభ్యున్నతికి పవన్ ఎంతగానో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వర్తనపల్లి కాశి,పుల్లా బాబీ,అడపా ప్రసాద్,సజ్జా సుబ్రహ్మణ్యం, పాలూరి వెంకటేశ్వరరావు,చాపల రమేష్,మద్దాల మణికుమార్, దినేష్ యాదవ్, గుండుమోగుల సురేష్, రామిశెట్టి సురేష్, మైలువరపు రాజేంద్రప్రసాద్, పైబోయిన వెంకటరామయ్య అడబాల నారాయణమూర్తి, కోనగళ్ల హరినాథ్,కట్టుబోయిన వెంకటలక్ష్మి, వెజ్ విజయ రత్నకుమారి, ముద్దాల లక్ష్మీ ప్రసన్న జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల తరుపున ప్రశ్నించే జనసేన పార్టీ ఆవిర్భావం...






- జనసేన పార్టీలో అవినీతికి తావు లేదన్న వైస్ ఎంపీపీ బండారు
- పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసమే ప్రతి జనసైనికుడు శ్రమించాలి

**కూనవరం,పెన్ పవర్,మార్చి 14.**ప్రజ సమస్యలను పరిష్కరించడానికి,ప్రజల తరపున ప్రశ్నించడానికి నేనున్నాను అనే భరోసా కల్పించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీ.12 వసంతాలు పూర్తి చేసి 13వ వసంతంలో అడుగుపెడుతున్న సందర్భంగా కూనవరం మండలం టేకులబోరు గ్రామంలో జనసేన పార్టీ కార్యాలయం నందు ఆ పార్టీ వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు పార్టీ జెండాను ఆవిష్కరించి జనసేన కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసారు.ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్రంలో,మండలంలో ఎక్కడ అవినీతికి తావులేని రాజకీయాలు జనసేన పార్టీ చేస్తుందని అన్నారు. అవినీతిపరులను పార్టీలో ఉపేక్షించే పరిస్థితి లేదని అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఇది వరకే చెప్పారని,పార్టీ పేరుతో దందాలకు,వసూళ్లకు పాల్పడే వ్యక్తులను ఉపేక్షించే పరిస్థితి లేదని,రానున్న పంచాయితీ ఎలక్షన్లో నీతి, నిజాయితీగా పనిచేసే కార్యకర్తలకే పదవులు దక్కుతాయని ప్రతి ఒక్క కార్యకర్త ఆదిశగా కష్టపడి పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు.పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి జనసేన కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.

# టిడిపి నేత మంగారావుకు పితృవియోగం.



**గోపాలపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 14.** టిడిపి సీనియర్ నేత, చిన్నయ్య గూడెం ది రఘునాయక వ్యవసాయ సహకార పరపతి సంఘం మాజీ డైరెక్టర్ యంత్ర ప్రగడ మంగారావుకు పితృ వియోగం కలిగింది. ఆయన తండ్రి జగ్గారావు ప్రముఖ టిడిపి నాయకులు. పార్టీ ఆవిర్భావం నుండి ఆయన టిడిపికి ఎనలేని సేవలు అందించారు. శనివారం ఆయన అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు. దీంతో వెదుళ్లకుంట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మంగారావు పితృమూర్తి జగ్గారావు సౌమ్యుడు, వివాద రహితుడు కావడంతో మృతి చెందాడు అన్న సమాచారం తెలుసుకున్న వివిధ పార్టీల నాయకులు, అభిమానులు మంగారావు ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి ఓదార్చారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## భక్తి శ్రద్ధల మధ్య బలుసులమ్మ జాతర మహోత్సవాలు మూడవ రోజు పుట్టింటికి వెళ్లె అమ్మవారికి పొన్ను సమర్పణ







**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, మార్చి 14:**బలుసులమ్మ జాతర మహోత్సవాల సందర్భంగా రెండో రోజు ఆలయంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నాదం మధ్య యాగశాలలో గణపతి పూజలతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం యాగశాల ప్రదర్శన ప్రవేశం, గవయంత మర్జనులు, మండప పూజలు, నిత్యపోషణ, శివాభిషేకం, క్షేత్రపాలక మండపంలో ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు. అలాగే చండీ పారాయణం, చండీ హోమం, వేదపారాయణం, మూలమంత్ర జపం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. తరువాత మంగళవాయిద్యాల నడుమ గరగ నృత్యాలతో పురవీధుల్లో ఊరేగింపుగా అమ్మవారిని పాతూరులోని పుట్టింటికి తీసుకెళ్లి శ్రీ బలుసులమ్మ అమ్మవారికి సంప్రదాయబద్ధంగా పొన్ను సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# రాజ్యాధికారం దిశగా దళితులు సిద్ధాంత పరంగా బలోపేతం కావాలి

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన చర్చ గోష్టి లో డిజిపి సునీల్ కుమార్ పిలుపు






**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 14** సమాజంలో అన్ని రంగాల్లో వెనకబడిన దళితులు రాజ్యాధికారం దక్కాలంటే సిద్ధాంతపరంగా దళితులు బలోపేతం కావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఐపీఎస్ అధికారి (ఐజి పి) పి .సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. తరతరాలుగా అగ్రవర్ణ రాజకీయ పార్టీలకు దళితులు బానిసలుగా, ఓటు బ్యాంకు వస్తువులుగా మారుతున్నారని, మారుతున్న రాజకీయాల పరిణామాల నేపథ్యంలో భవిష్యత్తులోనైనా ఈ పద్ధతి మార్చుకోవాలన్నారు . అంబేద్కర్ సేవా కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక చెరుకూరి గార్డెన్స్ లో డాక్టర్ గుబ్బల రాంబాబు అధ్యక్షతన శనివారం ఉద్య"మాల" వాయిస్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకై చర్చ గోష్టి జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సునీల్ కుమార్ మాట్లాడుతూ, 4 ,5 దశాబ్దాలుగా పెత్తందారి రాజకీయ పార్టీలు ప్రతి ఎన్నికల సమయంలోనూ దళితులకు రాజ్యాధికారంలో స్థానం కల్పిస్తామని హామీలు గుప్పిస్తున్నాయని తీరా ఎన్నికలు అయ్యాక దళిత పేటలకే పరిమితం చేస్తు మోసం చేస్తున్నాయని విమర్శించారు. ఉత్తరాది రాష్ట్రాల్లో దళిత వర్గాలు సిద్ధాంతాలు, నాయకత్వం కోసం పనిచేస్తాయని, దక్షిణాది రాష్ట్రాల్లో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో 500 కి, బిర్యానీ కి అమ్ముడు పోవడం వల్లనే రాజ్యాధికారం దూరం అవుతుందన్నారు. సిద్ధాంతాల పరంగా దళిత పేటల్లో నాయకత్వాలు ఆర్థికంగా బలోపేతం కావలసిందన్నారు. రాజ్యాధికారం దక్కాలంటే కాపులు ,దళితులు ఏకం కావలసిన అవసరం ఉందన్నారు. మాజీ ఎంపీ హర్ష కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వాలు మారినా , పార్టీలు ఎన్ని వచ్చిన దళితుల రాతలు మారడం లేదని, ఆ పార్టీల నాయకత్వాలు దళితులను అన్ని రకాలుగా అణచివేస్తున్నారని విమర్శించారు. దళితుల అభివృద్ధి కోసం గత 40 ఏళ్ళు గా దేశంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలు తెచ్చాయని వాటిని అమలు చేయడంలో తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు, పార్టీలు నిర్లక్ష్యం వహించాయన్నారు. గత ప్రభుత్వంలో ఎస్ సి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి చిల్లిగవ్వ నిధులు విదల్చలేదని, ప్రస్తుత ప్రభుత్వంలోనూ రుణాలు మాటే లేదని దళితులు అభివృద్ధి చెందడం ఆ పార్టీలకు ఇష్టం లేదన్నారు. పలు జిల్లాల నుండి విచ్చేసిన దళిత నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాల సాధనకు దళితులందరూ రాగ ద్వేషాలను పక్కనపెట్టి ఐక్యం కావాలని, ఇతర బీసీ సామాజిక వర్గాలతో రాజ్యాధికారం సాధించేలా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో దళిత నాయకులు దాసి వెంకటరావు, అజరపు వాసు, స్టాలిన్, ఎల్వీ ప్రసాద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 16 నుంచి పదవ తరగతి పరీక్షలకు పటిష్ట

## ఈ ఏడాది 90 శాతం పైగా ఉత్తీర్ణత లక్ష్యం : డీఈఓ వాసుదేవరావు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 14:** జిల్లాలో ఈ నెల 16 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కె. వాసుదేవరావు తెలిపారు.

స్థానిక ఎస్ కే వి టి హై స్కూల్ లో శనివారం డిప్యూటీ డి ఈ వో దిలీప్ కుమార్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వహిం చనున్నట్లు చెప్పారు. జిల్లాలోని 19 మండలాల్లో మొత్తం 138 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసామన్నారు. జిల్లాలో మొత్తం 24,566 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని, 12,568 మంది బాలురు, 11,998 మంది బాలికలు ఉన్నారని తెలిపారు.

పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్షా కేంద్రాల్లోకి తప్పనిసరిగా ఉదయం 9.15 గంటల లోపు కేంద్రాలకు చేరుకోవాలని, ఉదయం 9.30 దాటిన తర్వాత అనుమతించబోమని స్పష్టం చేశారు హాల్ టికెట్ అందకపోతే వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా నేరుగా డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షలకు హాజరుకావచ్చని సూచించారు. 138 కేంద్రాల్లో 1,600 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు తెలిపారు.

ప్రతి రోజు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, కస్టోడియన్ల ద్వారా పోలీసు స్టేషన్ల నుంచి పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాలను తరలించేలా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

పరీక్షల పర్యవేక్షణ కోసం విద్యాశాఖ అధికారి, రెవెన్యూ అధికారి, పోలీసు అధికారితో కూడిన ఐదు ఫ్లయింగ్ స్క్వాడ్లను , 18 సిట్టింగ్ స్క్వాడ్లు, 18 రూట్ ఆఫీసర్లను నియమించినట్లు చెప్పారు. జిల్లాలో 8 సమస్యాత్మక పరీక్షా కేంద్రాలను గుర్తించి అక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పర్యవేక్షణ చేపడుతున్నట్లు తెలిపారు.గతంలో జిల్లాలో 2023లో 70 శాతం, 2024లో 83 శాతం, 2025లో 88 శాతం ఉత్తీర్ణత నమోదైందన్నారు. ఈ ఏడాది 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతంగా అమలు చేసినందున 90 శాతం పైగా ఉత్తీర్ణత సాధిస్తామనే నమ్మకం ఉందని తెలిపారు. సౌకర్యాలు ఉన్నందున బాలవిజ్ఞాన మందిరంలో స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

# ఈనెల 16 17 తేదీల్లో అండర్-14 గిరిజన క్రీడాకారుల ఎంపికలు

## పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ స్మరణ రాజ్



**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ మార్చి 14:** గిరిజన బాలబాలికల్లో క్రీడా ప్రతిభను వెలికితీయడానికి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో అండర్14 గిరిజన క్రీడాకారుల ఎంపికలు ఈనెల 16 మరియు 17 తేదీల్లో నిర్వహించనున్నట్లు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ స్మరణ రాజ్ తెలిపారు. ఈనెల 16న ఐటీడీఏ రంపచోడవరం డివిజన్‌కు, 17న ఐటీడీఏ చింతూరు డివిజన్‌కు చెందిన విద్యార్థులకు రంపచోడవరం గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల (బాలురు)లో ఈ ఎంపికలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ ఎంపికల్లో ఆర్చరీ, అథ్లెటిక్స్ (400 మీ., 800 మీ., 3 కిమీ/5 కిమీ పరుగులు, జావెలిన్ త్రో, లాంగ్ జంప్), వెయిట్ లిఫ్టింగ్ (బాలికలు), హాకీ (బాలికలు), కోకో (బాలికలు), ఫుట్‌బాల్ (బాలికలు), బాక్సింగ్ విభాగాలలో ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారులకు కడపలోని ఖేలో ఇండియా సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌లో ఉచిత శిక్షణ అందించి జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దుతారని తెలిపారు. ఈ ఎంపికల్లో పాల్గొనే విద్యార్థులు ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, జనన తేదీ ధృవీకరణ పత్రం తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. గిరిజన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్మరణ్ రాజ్ కోరారు.

# చింతూరు మండలంలో ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**చింతూరు, పెన్ పవర్ మార్చి 14:** చింతూరు మండలంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా జనసేన వీరమహిళ తీగల కవిత చేతుల మీదుగా పార్టీ జెండాను ఆవిష్కరించి, అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చట్టి జంక్షన్ నుండి ఐటిడిఏ కార్యాలయం వరకు జనసైనికులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాట్లాడిన వీరమహిళ తీగల కవిత, మండల అధ్యక్షుడు మడివి రాజు, సీనియర్ నాయకుడు పయ్యాల నాగేశ్వరరావులు జనసేన పార్టీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో జనసేన పార్టీ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఈ వేడుకల్లో ఉపాధ్యక్షులు తీగల రవి, ప్రధాన కార్యదర్శ బేడే సతీష్, కారం దుర్గారావు, సంయుక్త కార్యదర్శులు మడివి రవి, దోమల భగత్, మీడియం సుధీర్, కుంజా నాగు, కొవ్వాసి వెంకటేష్, నగేష్, మహేష్, పొడియం నాగార్జున్, పయ్యాల ప్రవీణ్, ప్రదీప్ తదితర జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# పదోతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

- హెచ్ ఆర్పి సి చైర్మన్ డాక్టర్ ఖండవల్లి లక్ష్మి



**రాజమహేంద్రవరం,మార్చి 14:** కూటమి ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ( ఆంధ్ర, తెలంగాణ ) మహిళా చైర్ పర్సన్ , టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా సెక్రటరీ, ఆల్ ఇండియా షెడ్యూల్డ్ కులాల రాష్ట్ర మహిళా విభాగం ప్రెసిడెంట్ డాక్టర్ ఖండవల్లి లక్ష్మి అన్నారు. దివాన్ చెరువు ఎస్.డి.ఎస్.ఎం.జెడ్.పి.పి హైస్కూలు పదోతరగతి విద్యార్థినీ విద్యార్థులకు ఆమె పరీక్ష ప్యాడ్లు పెన్నులు ఇతర సామాగ్రి ఉచితంగా అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఖండవల్లి లక్ష్మి మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ విద్యార్థుల చదువుకు ప్రతిబంధకంగా మారిందన్నారు. 13 సంవత్సరాల వయస్సు ఉన్న విద్యార్థులు సెల్ ఫోన్ నివారించేందుకు చట్టపర మైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. విద్యార్థులు మంచి మార్కులతో 10వ తరగతి లో ఉత్తీర్ణత సాధించాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ,విద్యార్థులు,ఉపాధ్యాయులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జనానికి సేవ చేయడానికి జనంలో నుంచి పుట్టింది జనసేన. ఇంచార్జ్ సువర్ణ రాజు.



**గోపాలపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 14.** జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కే పవన్ కళ్యాణ్ జనం కోసం జనసేన పార్టీని స్థాపించారని ఆ పార్టీ గోపాలపురం నియోజకవర్గం ఇంచార్జ్ దొడ్డి గర్ల సువర్ణ రాజు అన్నారు. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ మహోత్సవ వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా శనివారం ఆ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. నల్లజర్ల లో ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చోడసాని బాపిరాజు అధ్యక్షతన పార్టీ ఆవిర్భావ మహోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి సువర్ణ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సేవ, దయ, కరుణ, త్యాగం, నిజాయితీ, నిబద్ధత వంటి మహోన్నత మంచి లక్షణాలు కలిగిన వ్యక్తి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. ఆయన సారధ్యంలో తామంతా పని చేస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రానికి కావలసిన గొప్ప నాయకుడు పవన్ అని అన్నారు. అటువంటి వ్యక్తి సారథ్యంలో రాష్ట్రం దినదిన అభివృద్ధి చెంది దేశానికే తలమానికంగా నిలుస్తుంది అనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. అయితే నియోజకవర్గాన్ని సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉండేలా చూడవలసిన బాధ్యత జనసైనికులపై ఉందన్నారు. గత ఏడాది సభ్యత్వాల కంటే రెట్టింపు సభ్యత్వాలను నియోజకవర్గంలో చేసి తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కి బహుమతిగా ఇవ్వాలన్నారు. అందుకు జనసైనికులు, వీర మహిళలు రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ సభ్యత్వాలు వల్ల కలిగే లాభాలను ప్రజలకు వివరిస్తూ అదేవిధంగా రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ వ్యవహరిస్తున్న తీరు ఆయన పరిపాలన దక్షత వంటి విషయాలను ప్రజలకు తెలియజేసి వారిని చైతన్యవంతుడు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. అనంతరం అధ్యక్షులు బాపిరాజు మాట్లాడుతూ నల్లజర్ల మండలంలో జనసైనికుల పనితీరు పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఎక్కడ ఎవరికి ఏ ఆపద వాటిల్లిన మేమున్నామంటూ జనసైనికులు ముందుకు వచ్చి వారిని ఆదుకునే తీరు తనకు ఎంతో నచ్చిందన్నారు నియోజకవర్గంలోని జనసైనికులు మరింత రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి పార్టీ పటిష్టతకు ఐక్యంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండాను సువర్ణరాజు ఆవిష్కరించారు అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి అచ్యుత సత్యనారాయణ, నల్లజర్ల సొసైటీ డైరెక్టర్ గుడిసి శివకృష్ణ, ఐటీ కోఆర్డినేటర్ ఉన్నమట్ల సత్య కిరణ్, తెలికిచర్ల గ్రామ సర్పంచ్ బండి చిట్టిబాబు, సీనియర్ నాయకులు రుద్ర శ్రీనివాస్, మండల పార్టీ కార్యదర్శి కొత్తపల్లి హరిబాబు, గుండా బత్తుల వరుణ్ కుమార్ అని శెట్టి సత్య దేవి,సెంథిల్ కుమారి, తలారి సౌజన్య తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే గోపాలపురంలో జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పి రాజేంద్ర అధ్యక్షతన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు పోసిన గణపతి, జనసైనికులు, వీర మహిళలు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలకు చింతూరులో సర్వం సిద్ధం

ఎంఈఓ వెంకటేశ్వర్లు



**చింతూరు, పెన్ పవర్ మార్చి 14 :** చింతూరు మండలంలో ఈనెల 16వ తేదీ నుండి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి జి. వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం నుండి ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మండలంలో నాలుగు రెగ్యులర్ పరీక్ష కేంద్రాలు, రెండు ఓపెన్ పరీక్ష కేంద్రాలు కలిపి మొత్తం ఆరు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షలకు రెగ్యులర్ విద్యార్థులు 623 మంది, వన్స్ ఫెయిల్ (ప్రైవేట్) విద్యార్థులు 17 మంది, ఓపెన్ విద్యార్థులు 152 మంది కలిపి మొత్తం 812 మంది విద్యార్థులు హాజరుకానున్నారని వెల్లడించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని, పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ ద్వారా ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం అరగంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని ఎంఈఓ జి. వెంకటేశ్వర్లు సూచించారు.

## జనసేన సోదరులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కాకర్ల సత్యేంద్ర



**తాళ్ళపూడి, పెన్ పవర్, మార్చి 14:**జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేన సోదరులు కేక్ ఏర్పాటు చెయ్యటం, ఈ కార్యక్రమానికి మమ్మలన్ని పిలవటం నిజంగా చాలా సంతోషాన్ని ఇచ్చిందని టీడీపీ యువగళం నాయకులు కాకర్ల సత్యేంద్ర ప్రసాద్ తెలిపారు. అన్నదేవరపేటలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జనసైనికులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాకర్ల సత్యేంద్ర మాట్లాడుతూ జెండాలు వేరు పార్టీలు వేరయిన మన ఆశయం, మన లక్ష్యం ఒకటే అను, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అనేక సందర్భల్లో చెపుతూ వస్తున్నారని తెలిపారు. ఈ పొత్తు ఎప్పుడికి ఇలానే కొనసాగుతుందని, రాష్ట్ర ప్రజలు కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం ఈ పొత్తు శాశ్వతంగా ఉంటుందని అనేక సందర్భల్లో అయన తెలియజేసారని అన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు ని స్కిల్ డెవలప్మెంట్ కేసులో అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు పవన్ కళ్యాణ్ ఇచ్చిన స్ఫూర్తి నేటికి తెలుగుదేశం పార్టీ నాయకులు గాని, కార్యకర్తలు గాని మరిచిపోలేదని చెప్పారు. ఆ సమయంలో అయన అండగా నిలబడిన తీరు స్వచ్ఛమైన రాజకీయాలకు నిదర్శనం అని కొనియాడారు.
అలాంటి స్వచ్ఛమైన రాజకీయాలను గౌరవిస్తూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని కలిసి కట్టుగా ప్రజల్లోకి తీసుకుని వెళ్తామని తెలియజేసుకుంటూ ప్రతి జనసేన సోదరుడుకి జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన సోదరులు తాడి సింకు, మండాల సతీష్, మురళి, జగదీష్, కుమార్ రాజా, వంశీ, రాగోలు సతీష్, రమేష్, ఓలిపల్లి సతీష్,, సురేష్, కూచిపూడి గణేష్, పల్లె ప్రకాష్, కూచిపూడి నరేంద్ర, తొండేపు అమ్మిరాజు, కూచిపూడి జగన్, వీరమళ్ళ బంగార్రాజు, పేరూరి రమణ తదితరులు ఉన్నారు.

## నిస్వార్థ నాయకుడు స్టాలిన్ బాబు

- ఎమ్మెల్సీ ఇజ్రాయిల్




**అంబాజీపేట, పెన్ పవర్, మార్చి 14:**బడుగు బలహీన వర్గాల అభిమానం చూరగొని, తన రాజకీయ ప్రస్థానంలో నిస్వార్థ నాయకుడిగా ఎదిగి... ప్రజా హృదయాల్లో నిజమైన నాయకుడు స్థానం సంపాదించుకున్న స్టాలిన్ బాబు అభినందనీయుడని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ కొనియాడారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు నేలపూడి స్టాలిన్ బాబు పుట్టినరోజు వేడుకలు శుక్రవారం రాత్రి అంబాజీపేట లో ఆయన స్వగృహం వద్ద ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా ఎన్నో దళిత కాలనీల అభివృద్ధికి ఆయన కృషి చేశారని, సబ్ ప్లాన్ నిధుల సక్రమ అమలు కొరకు స్టాలిన్ బాబు విశేష కృషి చేశారని అన్నారు. ప్రజా సేవకుడిగా, రచయితగా, విద్యావేత్తగా అందరికీ సుపరిచితులైన స్టాలిన్ బాబు కు మంచి రాజకీయ భవిష్యత్తు ఉందని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల విషయంలోనూ ప్రజల దైనందిన అవసరాలైన విద్యా వైద్యం అందరికీ అందాలని ఆయన ఆకాంక్షిస్తారని అన్నారు. అనంతరం నాయకులు అభిమానులు గజమాలతో సత్కరించి కేక్ కట్ చేయించారు. వైయస్సార్ పార్టీ తాజా ,మాజీ ప్రజా ప్రతినిధులు, అభిమానుల కోలాహలం మధ్య పుట్టినరోజు వేడుకలు అటహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పి.గన్నవరం వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు, మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాస్, ఎస్.ఇ. సి సభ్యులు కుడిపూడి భరత్ భూషణ్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కుడిపూడి విద్యాసాగర్, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు దొమ్మేటి సత్య మోహన్, నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు దొమ్మేటి దుర్గారావు, మండల పార్టీ అధ్యక్షులు విత్తనాల ఇంద్ర శేఖర్, ఎన్నాబత్తుల ఆనంద్, ఎంపీపీలు దొమ్మేటి వెంకటేశ్వరరావు, కుసుమ వనజ కుమారి, జడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, వైస్ ఎంపీపీలు బయ్య చిన్నబాబు, సుధాబత్తుల లక్ష్మీ భార్గవి రాము,ఎంపీటీసీ సమాఖ్య అధ్యక్షులు ముత్తబత్తుల ప్రశాంత్ యడ్ల కిరణ్ బాబు, ఎంపీటీసీలు వడలి కృష్ణమూర్తి, వనచర్ల విజయదుర్గ పండు, బుడితి సత్యనారాయణమ్మ, మైలే నాగలక్ష్మి, సర్పంచులు కోట బేబీ రాణి, వాసంశెట్టి రేవతి పెదబాబు, గుమ్మడి ప్రసాద్, వడలి కొండయ్య,మాజీ సర్పంచులు నూకపెయ్యి చిన్న, కాంద్రేగుల గోపాలకృష్ణ, నాగబత్తుల శ్రీను, దేవరపల్లి చిన్న బాలయోగి, అందే వెంకట ముక్తేశ్వరరావు, వైయస్సార్సీపి నాయకులు పేరి శ్రీను, కొర్లపాటి కోట బాబు, ముత్తబత్తుల మణిరత్నం, మైలే ఆనందరావు, మట్టపర్తి హరి, నెల్లి సత్యనారాయణ, యజ్ఞశ్రీ వెంకటేశ్వరరావు, చింతపల్లి వెంకటేశ్వరరావు, గోసంగి సత్యనారాయణ, చింతా రాజేంద్ర ప్రసాద్, మిందగుదిటి రాంబాబు, జల్లి పండు, అడ్డగళ్ళ సాయిరాం, దేవరపల్లి గౌతమ్, సిహెచ్ రాధాబాయి, ముత్తబత్తుల సోమశేఖర్, నాగ బత్తుల రాజేష్, జల్లి సురేష్ గోపి,గోసంగి కుమారస్వామి,ఉందుర్తి ఆనందబాబు, చిల్లే ధనరాజు, గంటి శ్రీరామమూర్తి,చిల్లే శ్రీను
దళిత నాయకులు పులిదిండి సత్యనారాయణ, నాగాబత్తుల వెంకటపతి, నాగబత్తుల నరసింహమూర్తి, సాధనాల బాలకృష్ణ,ఇసుకపట్ల శ్రీనివాస్ రావు, బీర సురేష్ కుమార్, కోట గోపి, నేలపూడి సత్యనారాయణ, కాకర కృష్ణ కాంత్, నేలపూడి చినబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ దురాక్రమణ దాడిని ఖండించండి.

- **ఇజ్రాయెల్, అమెరికాతో భారత్ దౌత్య, వాణిజ్య సంబంధాలు రద్దు చేసుకోవాలి.**
- **నిత్యవసర వస్తువుల సంక్షోభం రాకుండా చేయాలి. కర్నాకుల డిమాండ్.**




**గోకవరం పెన్ పవర్ మార్చి 13 :**--ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ దురాక్రమణ దాడిని ఖండించాలని,
ఇజ్రాయెల్, అమెరికాతో భారత్ దౌత్య, వాణిజ్య సంబంధాలు రద్దు చేసుకోవాలని-పెరిగిన గ్యాస్ ధరలను తగ్గించి, నిత్యవసర వస్తువులు సంక్షోభంలోకి వెళ్లకుండా చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం నాడు తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం శివరాం పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రైతు-కూలీ సంఘం ఆద్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.
ఈ సందర్భంగా కర్నాకుల మాట్లాడుతూ పశ్చిమ ఆసియాపై, ఆయిల్ పై ఆధిపత్యం కోసమే ఇరాన్ పై అమెరికా,ఇజ్రాయెల్ దురాక్రమణ దాడులకు, యుద్ధానికి దిగిందని,ఇది అత్యంత హేయమైన, అన్యాయమైన చర్య అని కర్నాకుల విమర్శించారు.
ప్రపంచ వనరులు కొల్లగొట్టడానికి, ప్రపంచ వాణిజ్య, రాజకీయ, ఆర్థిక ఆధిపత్యం కోసం అమెరికా, దాని పెంపుడు జంతువు ఇజ్రాయెల్ మారణహోమం చేస్తూ
రక్తపు చేతులతో మానవత్వం, ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నదని,ఇది నగ్నమైన అమానుష చర్యలకు దొంగ ముసుగు మాత్రమేనని అన్నారు.
నరహంతకులతో చేతులు కలుపుకొని, ఆలింగనాలూ భారత దేశం చేసుకోవడమే రక్త, నరహంతక చర్యలలో భాగం కావడమేనని, మోడీ, ట్రంప్, నేతన్యాహు త్రయం జాతి విద్వేష విధానాలలో, నరహంతక చర్యలలో అన్నదమ్ములుగా మారారని, ఇది మన దేశ పౌర సమాజంకు అవమానం అని ఆయన తెలిపారు. భారత్ లాంటి ప్రజాస్వామిక దేశం ప్రపంచ హంతకులతో చేతులు కలుపుకోవడం దేశ ప్రజలందరినీ అవమానించడమేనని కర్నాకుల అన్నారు. వెంటనే యుద్ధం ఆపాలని , అంతర్జాతీయ సంస్థలు జ్యోకం చేసుకోవాలని ,నరహంతకులతో మోడీ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాలన్నీటిని రద్దు చేసుకోవాలని కర్నాకుల డిమాండ్ చేశారు.
ప్రపంచ ఆధిపత్య ధోరణి విధానంలో భాగంగానే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. గ్యాస్ కొరత వల్ల చిన్న చిన్న హోటల్స్ నడిపే వాళ్ళు ఇబ్బందులు గురవుతున్నారని,హాస్టల్లో విద్యార్థులు ఇబ్బంది పడే పరిస్థితి ఉందని ఆయన తెలిపారు. కావున భారత ప్రభుత్వం తక్షణమే అమెరికా, ఇజ్రాయిల్ దురాక్రమణ చర్యలను, దాడులను ఖండించి,ఇరాన్ పై దాడులను ఆపే ప్రయత్నం చేయాలని,అలాగే ఐక్య రాజ్య సమితి తో మాట్లాడి శాంతినినెలకొల్పాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద,అర్జున్, సత్యవతి,అచ్చిరాజు, సూరిబాబు, రామకృష్ణ, సూర్యకాంతం, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో చట్ట వ్యతిరేక కార్యకలాపాల పై డ్రోన్ లతో నిఘా



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 14 :** తూర్పుగోదావరి జిల్లాలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు రాత్రంతా డ్రోన్ లతో పోలీసులు ప్రత్యేక నిఘా నిర్వహించారు. రాత్రి సమయంలో జిల్లాలో అసాంఘిక శక్తులను, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్టు వేయాలని లక్ష్యంగా డ్రోన్ కెమెరాలతో క్షేత్రస్థాయిలో జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు జిల్లా అంతట ప్రత్యేక నిఘా కొనసాగుతుంది. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లో పరిధిలో నిర్మానుష్యమైన ప్రదేశాలలో బహిరంగంగా మద్యం సేవించడం ,గంజాయి సేవించడం,పేకాట, ఈవిటిజింగ్, చైన్ స్నాచింగ్, జూదం తదితర నేరాల పై ప్రతిరోజు రాత్రి సమయాలలో డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ప్రత్యేకంగా పాడుపడిన ఇల్లు, అపార్ట్మెంట్ల మీద, నివాస గృహాల పై డ్రోన్ కెమెరాలతో చిత్రీకరించడం జరుగుతుంది.

## చెవ్వూరి బంగార్రాజు ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**తాళ్ళపూడి, పెన్ పవర్, మార్చి 14:**జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్నదేవరపేట గ్రామంలో జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు చెవ్వూరి బంగార్రాజు ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే, జనసేన పార్టీ కొవ్వూరు నియోజకవర్గ ఇంచార్జ్ టి.వి.రామారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగుబంటి బాలకృష్ణ, సిద్దా రామకృష్ణ, ఆటపాకల సోమశేఖర్, పూలపల్లి బాలకృష్ణ , గ్రామ కార్యాకర్తలు, జనసైనికులు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తోట రామకృష్ణను సత్కరించిన డా.గూడూరి



**తాళ్ళపూడి, పెన్ పవర్, మార్చి 14:**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణని గోపాలపురం నియోజకవర్గ పరిశీలకులుగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణకి అత్యంత సన్నిహితులు రాజమండ్రి పార్లమెంట్ ఇంచార్జ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ దివాన్ చెరువు విజయ భారతి చెస్ట్ హాస్పిటల్లో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పెద్దేవం గ్రామ సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు, తూర్పు గోదావరి జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు ఇంటి వీర్రాజు, తాళ్లపూడి మండల కాపు సంఘం అధ్యక్షుడు నామా ప్రకాశం, పార్టీ మండల ఎగ్జిక్యూటివ్ మెంబెర్ చామకూరి సత్యనారాయణ ఉన్నారు.

## ఘనంగా జనసేనపార్టీ13వ.ఆవిర్భావ దినోత్సవం



**-జనసేనమండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ**

**వి.ఆర్.పురం పెన్.పవర్.మార్చి.14** :మండలంలోని వి.ఆర్.పురం జనసేనమండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,
జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సం పురస్కరించుకొని,మండలంలోని భారీ ర్యాలీ నిర్వహించారు. జనసేనపార్టీ కార్యాలయం వద్ద జనసేన పార్టీ అధ్యక్ష కార్యదర్శిలు,ములకాల సాయికృష్ణ,బాగుల అంజన్,రావు,జనసేనపార్టీ జెండా ఆవిష్కరించారు. జన సేన పార్టీ12 సంవత్సరాలు పూర్తి చేసుకుని 13వ వసంతంలోకి అడుగుపెడుతున్న తరుణంలో మండల జన సైనికులు,మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, ఆద్వర్యంలో జనసేన పార్టీ 13వ.ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,మాట్లాడుతూ జనసేన అధినేత రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్,కళ్యాణ్,ఆశించి న మార్పు కోసం,సిద్ధాంతాలకోసం ప్రతి జనసైనికుడు సైనికుడిలా ఈరోజు పాడేరు లో పర్యటించారని,గిరిపు త్రుల మధ్య పార్టీ ఆవిర్భావ దినోత్సవం సాధారణంగా జరుపుకున్నారని,రాష్ట్ర ప్రయోజనాలే ధ్యేయంగా పుట్టిన జనసేన పార్టీ,నేడు ప్రజలగుండెల్లో బలమైన స్థానాన్ని సంపాదించుకుందని,రాబోయే రోజుల్లో వి.ఆర్.పురం, మండలం రంపచోడవరంనియోజకవర్గంలో జనసేన పార్టీ నుబలోపేతం చేస్తామని స్పష్టంచేశారు. ప్రశ్నిస్తానని ప్రజల పక్షాన పోరాడుతానని,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,చెప్పిన మాటలు చెవిలో ఇప్పటికీ మారు మ్రోగు తున్నాయని,కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు జనసేనపార్టీ కీలక భూమిక పోషిస్తుందని,కొనియాడారు. అనంతరం తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్,కుమార్,జడ్పీ.టి.సి, వాళ్ళ రంగా రెడ్డి,మాట్లాడుతూ ప్రజలకు సుపరిపాలన అందించాలంటే,ఉపముఖ్యమంత్రి పవన్,కళ్యాణ్,లా ఉండాలని,ఎన్నేళ్లయినా కూటమి ప్రభుత్వం కలిసి కట్టు గానే,ఉంటుందని,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఒక్కటేనని,ప్రజలకు మంచిపరిపాలన అందించడమేవారి దేయంఅంటూ కొనియాడారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రా న్ని అన్నీరంగాల్లో సమగ్రాభివృద్ధికి కలిసి పని చేస్తున్నారని వారన్నారు. మాజీ జడ్పీ.టి.సి,ముత్యాల రామారావు, బాగుల ప్రమీల,పెడపెట్ల పవన్,కళ్యాణ్,మాట్లాడుతూ సైకోపాలన పోయింది,ప్రజలు సంతోషంగా ఉన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని,ఇక సైకో ఆటలుసాగవని,విమర్శించారు. మండల కూటమి నాయ కులు జనసైనికులకు,అభిమానులకు,కార్యకర్తలకు శు భా కాంక్షలు తెలిపారు. అనంతరం రేఖపల్లి ప్రభుత్వం వైద్యశాలో చికిత్స పొందుతున్నరోగులకు పండ్లు,పాలు, బ్రెడ్,పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,వీర మహిళ, మండల ఉపాధ్యక్షురాలు బాగుల ప్రమీల రాణి,తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమర్, బీజేపీ మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు, , కార్యదర్శి బాగుల అంజనరావు,జడ్పీటీసీ వాళ్ళ రంగారెడ్డి,యూత్ ప్రెసిడెంట్,వైస్ ప్రెసిడెంట్, ముంజపు సాయిరాం, మాజీ జడ్పీటీసీ ముత్యాల రామా రావు,సహాయ కార్యదర్శులు కొత్తూరి శేషు,మాదిరెడ్డి బోసు,మాచర్ల వేణుబాబు,ముంజపు శ్రీరామ్,బీరక ప్రకాష్ రావు,పెట్టా రమేష్,ముత్యాల నాగేంద్రబాబు,పెట్ట నాగేంద్ర,అలజంగి శైలేష్,ఇందారపు ప్రసాద్,పరాంకుశం మణికంఠ, గోల్కొండ సాగర్,కల్లేపల్లి నాగరాజు,ములకాల కృష్ణ,మామిడి రాజు,సతీష్,పరాంకుశం చింటు,కోట్ల రాంబాబు,ముత్యాల సాయి కుమార్,కూటమి నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలకు దాతల సహకారం అవసరం



**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, మార్చి 14:** దేవాలయాల అభివృద్ధికి దాతల సహకారం మరులేనిదని పలువురు పేర్కొన్నారు.
అమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి మేకల నరసింహారావు అన్నదానానికి మంచినీళ్ళ 60 జగ్గులు వితరణగా స్వామివారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కంచిపల్లి అబ్బులు పాలకమండలి సభ్యులు కార్యక నిర్వహణ అధికారి ఇవివి సత్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.